సూర్య
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 07 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

## చంద్రగిరిలో వైసీపీ నుంచి

# చెవిరెడ్డి



**మరి టీడీపీ అభ్యర్థి ఎవరు ?... నానీ కా...లేకుంటే డాలర్ కా ?**

**టికెట్ ఎవరికనే మీమాంసలో టీడీపీ**

(తిరుపతి, బ్యూరో మేజర్ న్యూస్ )

అసెంబ్లీ ఎన్నికలు మరో రెండు నెలల్లో జరగనున్నాయి...అభ్యర్థుల ఖరారులో వైసిపి ముందుకు దూసుకెళుతోంది...అయితే టీడీపీ మాత్రం ఆచి, తూచి ఆలోచిస్తోనే ఉంది...చంద్రబాబు సొంతగడ్డ చంద్రగిరిలో టీడీపీ అభ్యర్థి ఎవరు అనేది ఇప్పటికి ప్రకటించలేదు..ఇక్కడ టీడీపీ సీనియర్ నేత పులివర్తి నాని బరిలో ఉన్నారు..కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో వైసిపి అభ్యర్థి మోహిత్ రెడ్డిని డీ కొట్టాలంటే సరైన అభ్యర్థి అవసరం ఉందని విశ్లేషకులు చెపుతున్నారు...ఈ నేపథ్యం లో వై సి పి నాయకులు స్పీడ్ మీదున్నారు. గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తానని చెల్తనకు అత్యంత సన్నిహితులు, మిత్రులు, బంధువులైనా సరే పార్టీ కోసం పక్కనపెట్టేశారు. ఈసారి అత్యంత వ్యూహాత్మకంగా వారసులకు జగన్ ప్రాధాన్యత కల్పించారు. సీనియర్ నేతలు పేర్ని నాని కుమారుడు పేర్ని కిట్టు, భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డి, చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు ఛాన్స్ ఇచ్చారు జగన్. ఈ నేపథ్యంలో చంద్రగిరి రాజకీయం రసవత్తరంగా మారింది. ఇక్కడ టీడీపీ గెలిచి దశాబ్దాలు గడుస్తోంది. స్వయంగా అధినేత చంద్రబాబు నాయుడు పుట్టిన నియోజకవర్గం కావడంతో ఈ స్థానానికి ఎప్పుడూ ప్రాధాన్యత వుంటుంది.

మిగతా 2లో



## జగన్మోహన్ రెడ్డి రౌడీలు...గూండాలను

# ప్రోత్సహిస్తున్నాడు

**వాళ్ళ ఇంటి విషయాలతో నాకు ఏమి సంబంధం**

**ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాక్ కావాలి**

**జి డి నెల్లూరు సభలో చంద్రబాబు నాయుడు**

(తిరుపతి/ వెదురుకుప్పం,బ్యూరో మేజర్ న్యూస్)



ఈ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం లో రౌడీలు, గూండాలను ప్రోత్సహిస్తున్నాడు...అతనే ఒక సైకో..ఇప్పుడు సొంత చెల్లిని పక్కన పెట్టాడు...మళ్ళీ ఈ రాష్ట్రం లో ఉన్న అక్క, చెల్లెమ్మలను ఏమి గౌరవిస్తారు..వీటిని గమనించి

రాబోయే ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే సీఎం వైఎస్ జగన్ మైండ్ బ్లాక్ కావాలని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు లో రా.. కదలిరా" సభల్లో సీఎం జగన్‌పై చంద్రబాబు నిప్పులు చెరిగారు.

మిగతా 3లో







**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిల సహకారంతో**

**పుంగనూరు ఐదేళ్లలో అభివృద్ధితో**





# పరుగో...పరుగు...



కర్ణాటక సరిహద్దుల్లో కరువుకు నిలయంగా ఉన్న పుంగనూరును 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబం పాలించిన అభివృద్ధి జాడలేదు. వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డిలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి మున్సిపాలిటీ రూపురేఖలు మార్చి వేశారు

పుంగనూరు, మేజర్ న్యూస్

మిగతా 2 లో

## స్మగ్లర్ల వాహనం ఢీ

# కానిస్టేబుల్ మృతి

**ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు**

**7 ఎర్రచందనం దుంగలు కారు స్వాధీనం**

**ఘటన పట్ల సీఎం దిగ్భ్రాంతి, రూ.30 లక్షలు ఎక్స్గ్రేషియా**

వివరాలు 3 లో



## ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే

# చర్యలు తప్పవు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీషా

**కలెక్టర్ డా.జి.లక్ష్మీ షా**

**తిరుపతి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:**

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలని, అన్ని ఆసుపత్రుల్లో ప్రసవ సమయంలో తప్పనిసరి డెలివరీ ప్రోటోకాల్ పాటించాలని,ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే చర్యలు తప్పవు అని,చిన్నపాటి పొరపాటుకు తావులేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లి, బిడ్డ క్షేమానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ పేర్కొన్నారు.

మిగతా 2 లో

శ్రీవారి సేవలో

## హిమాచల్ ప్రదేశ్ సీఎం

వివరాలు 2 లో



మొదటి పేజీతరువాయి....

# పుంగనూరు ఐదేళ్లలో అభివృద్ధితో పరుగులు



కర్ణాటక సరిహద్దుల్లో కరువుకు నిలయంగా ఉన్న పుంగనూరును 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబం పాలించిన అభివృద్ధి జాడలేదు. వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డిలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి మున్సిపాలిటీ రూపురేఖలు మార్చి వేశారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు 375.16 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెదిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డిలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి మున్సిపాలిటీ రూపురేఖలు మార్చి వేశారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుగులు తీస్తోంది. పట్టణ విస్తీర్ణం 16. 06 స్క్వేర్ కిలోమీటర్లు, పట్టణ జనాభా 63 172, ఓటర్లు 43,350 మంది వార్డులు 31 సచివాలయాలు 16, సిబ్బంది 203 మంది, రోడ్లు 132 కిలో మీటర్లు, కాలువలు 117 కిలోమీటర్లు, టిట్కోగృహాలు 1536 మందికి పంపిణీ, ఇండ్ల పట్టాలు 1266 మంది పంపిణీ,1064, డ్వాక్రా గ్రూపులకు120 కోట్లు పంపిణీ, పెన్షన్దారులు 5532 మందికి గాను నెలకు 1.66 కోట్లు పంపిణీ, ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం నిధులు 375.16 కోట్లు,

**ఆర్టీసీ డిపో ఏర్పాటు...**30 సంవత్సరాలుగా పుంగనూరు ప్రజలకు ఎండమావిగా మారిన ఆర్టీసీ డిపోను వైయస్సార్సీపి ప్రభుత్వం రావడంతో సుమారు 6 కోట్లతో నిర్మించారు. 2021 సంవత్సరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 110 బస్సులతో ప్రజలకు సేవలు అందిస్తోంది. ఎంబిటి రోడ్డు పట్టణంలో జమీందారుల కాలంలో సుమారు 60 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఎంపీటీ రోడ్డుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రావడంతో మహర్దశ పట్టింది. 52 కోట్ల తో సుమారు 60 అడుగుల మేర రోడ్డును విస్తరించి మధ్యలో డివైడర్లు, ఎల్ఈడి దీపాలు ఏర్పాటు చేసే కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. అలాగే కౌండిన్య నది కాలువలు రూ.20 కోట్ల రూపాయలతో పూడిక తీసి సిమెంట్ కాలువలను నిర్మించే కార్యక్రమం చేపట్టారు.

జగనన్న పట్టణాలు...పట్టణ సమీపంలోని జగనన్న కాలనీలలో గూడూరు పల్లి వద్ద 110 కోట్లతో అత్యంత సుందరంగా నిర్మించిన డిట్కో గృహాలను 1536 మ ందికి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే 1266 మందికి ఇండ్ల స్థలాలు కేటాయించారు. రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో జగనన్న కాలనీలు పట్టణాలను తలపిస్తుంది.

**సోలార్ వెలుగులు...**రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలోనూ లేని విధంగా 6 కోట్లతో మున్సిపాలిటీలో సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ప్రతినెల 30 లక్షల విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించి భారంగా ఉన్న విద్యుత్ బిల్లుల నిధులను అభివృద్ధి పనులకు కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎంబిటి రోడ్డు ను అనుసంధానం చేస్తూ పట్టణ సమీపంలోని అరబిక్ కళాశాల నుంచి భీమగానిపల్లి వరకు 8 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు ను సుమారు రూ.230 కోట్లతో ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని కోర్టు రోడ్డును రూ.6 కోట్లతో సుమారు 60 అడుగుల రోడ్డును వేశారు. రోడ్డు మధ్యన డివైడర్ ఏర్పాటు చేసి, ఎల్ఈడి దీపాలు ఏర్పాటు చేయడంతో బైపాస్ రోడ్డు అత్యంత సుందరంగా మారింది. అలాగే పుంగమ్మ చెరువు కట్టను రూ.5 కోట్లతో విస్తరించే కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. దీని ద్వారా ఆ ప్రాంతంలో ఇండ్ల స్థలాల ధరలకు రెక్కలు రావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది.

**పార్కులు ఏర్పాటు...**పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్ట నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు మధ్యగల ప్రాంతంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించేందుకు సుమారు రూ.6 కోట్లతో పార్కులు ఏర్పాటు చేశారు. చెరువు కట్టపై రూ.3 కోట్లతో పార్కు పనులు పూర్తికా వస్తుంది. ఎల్ఈడీ దీపాలు, వాకింగ్ ట్రాక్, వివిధ రకాల పూల మొక్కలు పెట్టి, బెంచులు ఏర్పాటు చేయనున్నారు. అలాగే గోకుల్ సర్కిల్, ఎల్ఐసి కాలనీలో కూడా చిన్న పార్కులు అందులో వ్యాయామం, చిన్నపిల్లలకు ఆటలకు వస్తువులు ఏర్పాటు చేయనున్నారు.

ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు...ప్రజలకు రైతులకు ఎంతో అనుకూలంగా ఉండేందుకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో సుమారు రూ.4 కోట్లతో మండల భవనం సముదాయం నిర్మించారు. అలాగే ట్రాన్స్కో డివిజన్ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. అలాగే నూతన భవనాలను రూ.3 కోట్లు కేటాయించారు. పనులు చురుగ్గా సాగుతున్నాయి. పట్టణంలో ఆర్టీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. పక్కా భవనాల కోసం రెండు ఎకరాలు స్థలాన్ని కేటాయించారు. అలాగే కుమ్మర నత్తం పంచాయతీలో కోటి రూపాయలతో ట్రాన్స్ఫార్మర్ల ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు.

**పలు అభివృద్ధి పనులు...**పట్టణంలో నాడు-నేడు పథకం కింద 16 స్కూల్ లను రూ.1.90 కోట్లతో అభివృద్ధి చేశారు. అలాగే ప్రత్యేక గ్రాంట్ ద్వారా రూ.20 కోట్లతో కాలువలు, రోడ్లు, పైప్ లైన్లు కలిపి దాదాపుగా 230 పనులు చేపట్టేందుకు టెండర్లకు ఆహ్వానించారు. అలాగే వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను 1.60 కోట్లతో పట్టణంలోని ఎంపీటీ రోడ్డు లోని ట్రావెలర్స్ బంగ్లాలో సుమారు రూ.3 కోట్లతో విశ్రాంతి భవనం నిర్మించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఎంపీ మిథున్ రెడ్డి సొంత నిధులతో ప్రతి వార్డులోనూ ఒక్కొక్క ఆర్ఓ ప్లాంట్లు నిర్మించారు.

**పట్టణంలో ప్రముఖుల విగ్రహాలు...**పట్టణంలో వివిధ ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్థలాన్ని సొంత నిధులను కేటాయించారు. భీమగాని పల్లె సర్కిల్లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే చదల్ల సర్కిల్లో సైరా నరసింహారెడ్డి విగ్రహం ఏర్పాటు చేశారు. అరబిక్ కళాశాల సర్కిల్లో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించారు. ఇందిరా సర్కిల్లో వాల్మీకి మహర్షి , జ్యోతిరావు పూలే, తెలుగుతల్లి **విగ్రహాలను ఏర్పాటు చేశారు.**

**జగన్ఇచ్చిన హామీ...**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేశారు. 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి ఐదేళ్లలో చేపట్టం జరిగింది. నియోజకవర్గంలో ప్రభుత్వంలో లబ్ధి పొందిన వారి వివరాలు అభివృద్ధి వివరాలను డిజిటల్ బోర్డుల ద్వారా సచివాలయాల్లో ప్రదర్శించి పారదర్శకతను పాటించాం. మున్సిపాలిటీలోని సమస్యలను గుర్తించి అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం.

**ఊహించని అభివృద్ధి...**వైయస్సార్సీపి ప్రభుత్వం రావడంతో మున్సిపాలిటీలో ఊహించిన అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ వెంకట మిథున్ రెడ్డి ల కృషితో వందల కోట్లు విడుదల చేశారు. అన్ని ప్రాంతాల్లోనూ మౌలిక వసతులు ఏర్పాటు చేసి పుంగనూరును ఆదర్శ మున్సిపాలిటీగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు.



మొదటి పేజీతరువాయి....

## చంద్రగిరిలో వైసీపీ నుంచి చెవిరెడ్డి ఒకే

1978లో చంద్రగిరి నుంచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు చంద్రబాబు. ఆ తర్వాత 1983లో టీడీపీ ఆవిర్భవించినప్పటికీ.. బాబు కాంగ్రెస్ అభ్యర్థిగానే పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో చంద్రబాబు తన కార్యక్షేత్రాన్ని కుప్పంకు మార్చారు. అయితే చంద్రగిరి కాంగ్రెస్కు కంచుకోటగా మారింది. మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి కాంగ్రెస్ నుంచి నాలుగు సార్లు విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా టీడీపీకి అదృష్టం కలిసి రాలేదు. 2014, 2019లలో వైసీపీ నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయం సాధించారు. 2014లో గల్లా అరుణను, 2019లో పులవర్తి నానిలపై చెవిరెడ్డి గెలిచారు. ఈసారి ఎన్నికల్లోనూ పులివర్తి నానికే టికెట్ కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయనే ఇప్పుడు చంద్రగిరి టీడీపీ ఇన్ఛార్జ్గా కొనసాగుతున్నారు. అయితే చంద్రగిరి టికెట్ తనకు కేటాయించాలని రియల్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరుతున్నారు.ఈయన స్వస్థలం తిరుపతి రూరల్ మండలంలోని పెరుమాళ్లపల్లి. ఎంబీఏ, పీహెచ్డీ చేసిన ఉన్నత విద్యావంతుడు దివాకర్ రెడ్డి. మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజా రాజ్యం పార్టీ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన అప్పట్లో యువరాజ్యం చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. ఆ సమయంలోనే చంద్రగిరి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ .. ఆ పార్టీ కాంగ్రెస్లో విలీనం కావడంతో దివాకర్ రెడ్డి రాజకీయాలకు దూరంగా వుంటున్నారు. తిరుపతి రూరల్ మండలంలో దివాకర్ రెడ్డి బలం, బలగం దండిగా వున్నాయి. తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి పరిధిలో వెంచర్లు వేసి జోరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఆయన సామాజిక సేవలోనూ ముందున్నారు. క్రీడాకారులు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పేదలకు వైద్య సాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి రాజకీయాల్లో యాక్టీవ్ కావాలని భావిస్తున్న ఆయన ఇటీవల చంద్రబాబు, లోకేషలను కలిసినట్లుగా చంద్రగిరి ప్రాంతంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో రెడ్లతో పాటు కమ్మ, బలిజ సామాజిక వర్గాల ఆధిపత్యం ఎక్కువ. దీనికి తోడు భారీగా వున్న అనుచరగణం సాయంతో తాను గెలుస్తానని దివాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతా బాగానే వుంది కానీ.. ఇక్కడ పులివర్తి నాని చురుగ్గా వున్నారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా టీడీపీ కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. ఆయన కూడా టికెట్పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మరి నానిని కాదని దివాకర్ రెడ్డికి టికెట్ వస్తుందా.. ఒకవేళ డాలర్కు టికెట్ ఇస్తే.. నానిని ఎలా డీల్ చేస్తారనేది తెలియాల్సి వుంది.

## శ్రీవారి సేవలో హిమాచల్ ప్రదేశ్ సీఎం

**తిరుమల, మేజర్న్యూస్:**తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జయరాం ఠాకూర్, సినీ నటుడు రీచార్డ్ రిషిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల రీచార్డ్ రిషి మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే తమిళ, తెలుగు సినిమాల్లో నటించనున్నట్లు తెలిపారు.

## 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోండి

**శాంతిపురం, మేజర్న్యూస్:**జనవరి 1 2024 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని శాంతిపురం ఏపిఎం గ్రీటా సీసీలు పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు మంగళవారం కని కెర బోయినపల్లి తుమిసి 64 పెద్దూరు శివరాంపురం కర్లఘట్ట రాళ్ల భూదుగురు గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమంలో సిసిలు భాగ్యలక్ష్మి గోపి వెంకటస్వామి రామచంద్ర కృష్ణ సంఘమిత్రాలు శంకర్ శ్యామల దుర్గ రాజు గీత సంగీత మంగమ్మ కాంతప్ప వివో లీటర్లు లక్ష్మమ్మ పాల్గొన్నారు.




మొదటి పేజీతరువాయి....

## ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే చర్యలు తప్పవు

మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో జరిగిన ప్రసూతి మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులతో, చికిత్స అందిందించిన డాక్టర్లు , అంగన్ వాడి, ఎ.ఎన్.ఎం. ఆశాలతో జిల్లా కలెక్టర్ మరియు మెటర్నల్ డెత్ సర్వేలన్స్ రెస్పాన్స్ కమిటి అధ్యక్షులు డా.జి. లక్ష్మీ శ అధ్యక్షతన ఆడిట్ నిర్వహణ జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి పొరపాటుకు తావులేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లి, బిడ్డ క్షేమానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రులల్లో జరిగే మాతృ మరణాల పై సంబందిత బంధువులు వివరణ పరిగణలోకి తీసుకుంటామని , నిర్లక్ష్యం వ హించిన వారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని అన్నారు. గర్భవతి నుండి ఆమె ఆరోగ్యం కోసం అంగన్వాడి పోషకాహారం అందించడం, ఎ.ఎన్.ఎం. ప్రతినెల ఆసుపత్రికి తీసుకువెళ్ళి పరీక్షలు నిర్వహించి అనీమియా వంటివి లేకుండా చూడటం, ఆశాలు వారు సరైన సమయానికి చికిత్స పొందుతున్నారా లేదా చూడాలని అన్నారు. ఒక మరణం జరిగితే ఆశా నుండి ప్రసవ సమయంలో వున్న డాక్టర్ వరకు భాద్యత వహించాల్సి వుంటుందని , నిర్యక్ష్యంకు తావు ఇవ్వరని, ఇది వారి ప్రాణానికి సంబంధించిన అంశం అనేది గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసూతి ప్రోటోకాల్ మేరకు అన్ని వసతులు, డాక్టర్లు అందుబాటులో వుండాలని అన్నారు. ప్రవేట్ ఆసుపత్రుల్లో ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వ హై రిస్క్ టీం కు సమాచారం అందించాలని సూచించారు. మరణించిన వారి బంధువుల అభిప్రాయం మేరకు ఎవరి వద్ద తప్పు జరిగింది? అంగన్ వాడిల నుండి పౌష్టికాహారం అందకనా ? ఎ.ఎన్.ఎం. ప్రతినెలా సరైన సూచనలు ఇవ్వకనా? డ్యూటీ డాక్టర్లు, ప్రసవ సమయంలో వున్నా డాక్టర్లు సరైన చికిత్స ఇవ్వకనా? అనేవి రికార్డులతో పరిశీలించి చర్యలు తీసుకోనున్నామని అన్నారు. ఆగస్ట్ 23 నుండి నవంబర్ 23 మరణించిన 4 శిశు మరణాలకు, నవంబర్ మాసంలో 2 మాతృ మరణాలకు చెందిన బంధువుల స్టేట్ మెంట్ ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యం జీరో మరణాలని అన్నారు. అంగన్ వాడి లు, ఎ.ఎన్.ఎం.లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్యం, సౌకర్యాలను పేదలకు వివరించాలని, అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

గర్భవతులు ఆరోగ్యంగా వున్నా నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య సవలు పొందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి ఎంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయింపుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆధునిక సదుపాయాల కల్పనతో, వైద్య ఆరోగ్య సిబ్బం ది, స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు చేసిందని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాల రూపకల్పనతో ప్రజారోగ్యానికి కట్టుబడి ఉందని, ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంతే కాకుండా బాల్య వివాహాలు జరగకుండా ఎప్పటికప్పుడు గ్రామంలో నిఘా ఉంచాలని, ఎస్సీ ఎస్టీ కాలనీలు, గిరిజన ప్రాంతాలు, అక్షరాస్యత తక్కువ ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అంగన్వాడీ, మహిళా పోలీస్, ఆశా లు తదితరులు చైతన్యవంతులను చేయాలని, బాల్య వివాహాలు జరిపే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమీక్షలో కమిటీ కన్వీనర్ మరియు జిల్లా వైద్య అధికారి డా.శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, డిసిహెచ్ఎస్ ఆనంద రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని జయలక్ష్మి, డిపిఎంఓ శ్రీనివాసరావు, అదనపు డిఎంహెచ్ఓ అరుణ సులోచన, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థ సారధి, జిల్లా సర్వైవలేన్స్ అధికారిని తేజేశ్వరి ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ శ్రీ కాళ హస్తి నియోజకవర్గం ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో ఏపీ సీడ్స్ హమాలీ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎంవి కండ్రిగ గ్రామస్తులు ఏపీ సీడ్స్ లొ పనిచేసే కూలీలు 200 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు, వీరిని బొజ్జల సుధీర్ రెడ్డి తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏపీ సీడ్స్ కూలీల సంఘం నాయకులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ నందు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నందు 1లక్ష20వేల కింటాల్లో ధాన్యం వచ్చేదని తద్వారా కూలీలకు పుష్కలంగా పని లభించేదని, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 వేల కిటాలకి మాత్రమే ధాన్యం రావడంతో కూలీలకు గిట్టుబాటు కావడం లేదని ,సా ్థనిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి పలుమార్లు తమ సమస్యలు చెప్పిన పట్టించుకోకపోవడంతో, నేడు తాము తమసమస్య పరిష్కార దిశగా కార్యాచరణ చేపట్టండి అంటూ, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జలసుధీర్ రెడ్డితో ఒక వారం ముందుమాట్లాడామని, తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కూలీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో నేడు 200 మంది తో ఏపీ సీడ్స్ కూలీలతో బొజ్జలసుధీర్ రెడ్డి స్వగృహంనందు బొజ్జలసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తాము తెలుగుదేశం పార్టీలో చేరామని ,తెలుగుదేశం పార్టీ గెలుపొందే విద ్ంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అధికార ప్రభుత్వం ఆగడాలను బలి అయిపోతున్న శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కూలీలు టియంవి కండ్రిగ గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీలో భారీగా చేరారని, పార్టీలో చేరిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఇన్ని రోజులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఏపీ సీడ్స్ తొందర్లోనే ప్రైవేటీకరణ అవుతుండడం హేయమన చర్యని ,కూలీల కడుపు కొట్టడానికి ఇలాంటి కార్యాచరణ చేపడుతున్నారని వైసీపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు, మరో 70 రోజుల తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని స్థానిక ఎమ్మెల్యేగా గెలుపొంది వెంటనే, ఏపీ సీడ్స్ ప్రభుత్వం అధీనంలో ఉండేటట్లు కార్యాచరణ చేపడతారని తెలియజేశారు, గత ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఏపీ సీడ్స్ కుదలి నందు ప్రసంగిస్తూ కూలీలను పర్మినెంట్ చేస్తానని ప్రసంగించారని, కానీ ఇప్పటివరకు ఏపీ సీడ్స్ కూలీల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ లో పనిచేసే కూలీలను పర్మినెంట్ చేసే విధంగా కార్యాచరణ చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ హమాలీ సంఘం గౌరవ సలప ాదారులు పి. మునెయ్య, మొద్దు రవి,పి.సహ దేవరెడి ్డ,సోయింది. ఈశ్వర్ రెడ్డి,కే.హరిబాబు రెడ్డి, సి.మోహన్ రెడ్డి,బి.వెంకటేష్ రెడ్డి,కే.గురవా రెడ్డి, ఆర్.ముని కృష్ణ రెడ్డి, గోపాల్, పి.వరమ్మ, కే.రాధ, రవనమ్మ, చంద్రమ్మ, సరోజమ్మ, జ్యోతి, అమ్ములు, భారతి, రాజేశ్వరి, గీతా, జయ, ఉషా,కే.మునికృష్ణ రెడ్డి, ఆర్.చంగా ్రాయ రెడ్డి, కే.మునేయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మగ్లర్ల వాహనం ఢీ కానిస్టేబుల్ మృతి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకునే క్రమం లో స్మగ్లర్ల వాహనం ఢీ కొని కానిస్టేబుల్ గణేష్ (32) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు కారకులైన ఇద్దరు స్మగ్లర్లు అరెస్టుతో పాటు ఏడు ఎర్రచందనం దుంగలను టాస్కఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కానిస్టేబుల్ మృతి ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తక్షణం మృతుడు కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ సంఘటనపై మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణా రావు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ జరిగిన సంఘటనను మీడియాకు వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ కు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్, వినోద్ టీమ్ లు సోమవారం రాత్రి అన్నమయ్య జిల్లా కే వి పురం సుండుపల్లి మార్గంలో తనిఖీలు చేపట్టారు. స్మగ్లర్లు వస్తారనే సమాచారం ఉండటంతో గుండ్రేవారిపల్లి ప్రాంతంలో మాటు వేశారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో స్విఫ్ట్ వాహనం రాగా దానిని సిబ్బంది అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్మగ్లర్లు కారు ఆపకుండా వేగం పెంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వాహనాన్ని ఆపుదామని ప్రయత్నించిన గణేష్ గుద్ది వేగంగా వెళ్లి ఒక పల్లపు ప్రదేశంలో వాహనం వెళ్లి ఆగిపోయింది. టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని పట్టుకునెందుకు ప్రయత్నించారు. దీంతో కారులో నుంచి దూకి డ్రైవర్ సహా ముగ్గురు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. వీరిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. పారిపోయిన వారికోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. కారులో లభించిన 7 దుంగలను, కారును స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన గణేష్ ను పీలేరు ఆసుపత్రికి తరలించగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రిలో వైద్యులు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్పీలు కృష్ణారావు, శ్రీనివాస్ చేరుకుని పతిస్థితి సమీక్షించారు. ఆసుపత్రికి చేరుకుని గణేష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని గణేష్ భౌతిక కాయానికి అంజలి ఘటించారు.

**మృతుడు గణేష్ కు భార్య ఈ ఇద్దరు పిల్లలు...**స్మగ్లర్ల దాడిలో మృతి చెందిన గణేష్ కు భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. గణేష్ స్వస్థలం ధర్మవరం టౌన్... గణేష్ మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.

**గణేష్ మృతిపై సీఎం దిగ్భ్రాంతి....రూ.30 లక్షలు ఎక్స్ గ్రేషియా సీఎం....**ఎర్రచందనం అక్రమ రవా ణాను అడ్డుకోవడంలో అసువులు బాసిన టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేష్ మృతి పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వ్యక్తం చేశా రు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేస్తూ 30 లక్షల రూపాయలను ఎక్స్గ్రేషియా గా ప్రకటించారు.

## డాక్టర్ పి శరత్ చంద్ర కు
# దుబాయ్ ఆహ్వానం



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** దుబాయ్ లోని గ్లోబల్ విలేజ్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు భరతనాట్య ప్రదర్శనకు గాను తిరుపతికి చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారులు డాక్టర్ పి శరత్ చంద్ర కు గ్లోబల్ విలేజ్ కమిటీ నుండి ఆహ్వానం అందింది.ఈ మేరకు వారు 7వ తేదీ చెన్నై నుంచి దుబాయ్ బయలుదేరుతునట్లు శరత్ చంద్ర తెలిపారు.దేశ విదేశాల్లో భారతీయ కలలను ప్రదర్శిస్తూ, భారతీయ సంస్కృతి సాంప్రదాయ ప్రాచీన కళలను వాటి విశిష్టతను ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క గొప్పతనాన్ని తన వంతు భాగంగా తన నృత్యం తో తెలియచేయడం తన పూర్వ జన్మసుకృతం గా భావిస్తున్నట్లు శరత్ చంద్ర పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించినటువంటి గ్లోబల్ విలేజ్ కమిటీ వారికి శరత్ చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.?

# జగన్మోహన్ రెడ్డి రౌడీలు...గూండాలను ప్రోత్సహిస్తున్నాడు

మొదటి పేజీతరువాయి....

అక్కడ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ... విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని అన్నారు. పేదరికంలేని రాష్ట్రాన్ని చూడాలనేది తన జీవితాశయమని తెలిపారు. పెరిగిన సంపద పేదలకు చేరాలనేది తన సంకల్పమని అన్నారు. తెలుగు జాతి ప్రపంచంలో నెంబర్‌వన్‌గా ఉండాలని కోరారు.ఒకరికోసం ఒకరు అన్నట్టు పాదయాత్రలు చేసుకున్న జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు వస్తే అందుకు తామెలా కారణం అవుతామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. నేరాలు చేసి జైలుకు వెళ్లిన జగన్ తరపున పాదయాత్ర చేయాలని షర్మిలకు తాము చెప్పలేదన్నారు. ఆరోజు పోటా పోటీగా పాదయాత్రలు చేసుకున్న వారిమధ్య ఆస్తి పంపకాలకు సంబంధించి తగాదాలు రేగాయన్నారు. అందుకే రోడ్డెక్కి షర్మిల అన్న జగన్ పై విమ ర్శలు చేస్తున్నారన్నారు.. ఆ విషయంలో షర్మిల తిరుగుబాటుకు తనకు సంబంధం ఉన్నట్టు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, జగన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకప్పుడు అదే అన్నాచెల్లెళ్ళు ఢిల్లీకి తిరిగి అక్కడి పెద్దల కాళ్ళు పట్టుకుని బెయిల్ తెచ్చుకోలేదా అని ప్రశ్నించారు. బెయిల్ కోసం కావాల ంటే చనిపోయిన తన తండ్రి వైఎస్సార్ పేరు ను కేసులో పెట్టకోమని జగన్ అన్నారని చంద్రబాబు విమర్శించారు.ఇప్పుడు ఆస్తులకు సంబంధించి గొడవలు రావడంతో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారని అన్నారు. అధికారం చేజారిపోవడం తప్పదని తెలిసినందుననే అభ్యర్థులను ఒక చోటి నుంచి మరో చోటికి ట్రాన్సఫర్ లు చేసుకుంటున్నారని, ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదని ఎద్దేవా చేసారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని అంటూ అయిదేళ్లలో 20లక్షల మంది యువత కు ఇంటి నుంచే పని చేసుకునే ఉద్యోగాలు ఇప్పిస్తానన్నారు. ఇప్పటిలా ఆరోగ్యం దెబ్బతీసే జె బ్రాండ్ మద్యం కాకుండా మంచి మద్యం సరసమైన ధరలకు అందిస్తామని చెప్పారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాను దోచుకుంటున్న పాపాల పెద్దిరెడ్డిని, దోపిడీదారులైన ఇతర ఎమ్మెల్యేలను ఇంటికి పంపిస్తామని చెప్పారు. వాలంటీర్లను తొలగిస్తామనే ప్రచారాన్ని ఖండిస్తూ ప్రజలకు సేవలు అందించే వారికి ఏమీ కాదని, వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసే వారిపై మాత్రం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. జనసే నతో పొత్తు ఉన్నందున ప్రకటన చేయడం లేదని అంటూ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ గా ఉన్న డాక్టర్ థామస్ కు మద్దతు ఇవ్వాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలకు చంద్ర బాబు విజ్ఞప్తి చేశారు.

# నూతన ఎమ్మార్వో ను ఘనంగా సన్మానించిన. జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్,,

**రామచంద్రపురం,మేజర్ న్యూస్**

చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలంలో, ఎమ్మార్వోగా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఉషారాణి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చంద్రగిరి ఇంఛార్జి దేవర మనోహర,మండల అధ్యక్షులు సంజీవి హరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇటీవల మండలంలో జరుగుతున్న వివిధ సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా, ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ అధ్యక్షులు శ్రీ యువ కిషోర్ మరియు సాయి యశ్వంత్ పాల్గొన్నారు.



# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో డి.ఎస్.టి క్యూరీ ఏ వన్ కేంద్రం ఏర్పాటు

## రూ..25 లక్షలు గ్రాంట్ విడుదల

తిరుపతి సిటీ మేజర్ న్యూస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో జి ఎస్ టి క్యూరీ ఏ1 కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (జి ఎస్ టి) ఢిల్లీ వారు అనుమతి ఇచ్చినట్లు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ డి. భారతి ప్రకటించారు.ఈ మేరకు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో కేంద్రం ఏర్పాటుతోపాటు రూ.25 లక్షల గ్రాంట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎక్కడ ఇ టువంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని ముఖ్యంగా తి రుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం. అందు లో ఒకటి కావడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ గ్రాంట్ కింద నిర్వహించబడే ఈవెంట్‌లు ఫ్యాకల్టీ ప్రా జెక్టులు, స్టూడెంట్స్ ఇంటర్న్‌షిప్‌లు, ఆగ్మెంటెడ్ రియా లిటీపై ఎఫ్‌డిపిలు, నేషనల్ కాన్ఫరెన్స్, విద్యార్థుల కోసం ఆగ్మెంటెడ్ రియాలిటీపై 3 నెలల సర్టిఫికేట్ కోర్సులు ఉంటాయన్నారు. వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ డి. భారతి తో పాటు ప్రొఫెసర్ ఎన్. రజని, రిజిస్ట్రార్ %×%,సెంటర్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతిని, డాక్టర్ పి భార్గవి, అసిస్టెంట్. కో-ఆర్డినేటర్, సెంటర్ ఇతర బృంద సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారంలో వైసీపీ విఫలం

## టిడిపి మహిళా నేత బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి మండలం కుంటిపూడి, రామానుజ పల్లి గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి కుంటిపూడి, రామానుజ పల్లి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయు డు,యూనిట్ ఇంచార్జి రవిల్ల రమేష్, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రాంబాబు నాయుడు,పాపి రెడ్డి, రవీంద్రనాద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,రాఘవులు, శివ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భకు ్తలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ

తిరుపతి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్: ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈ ఆర్ ఓ లతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై మరియు ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ%శీ%గా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు సుమోటో గా ఓటర్లను తొలగించరాదని, ఎలక్టోరల్ అభ్యర్థన మేరకు ప్రచురితమైన తుది జాబితాలో ఈఆర్ఓ లు జిల్లా ఎన్నికల అధికారి అనుమతి తో మాత్రమే తొలగించాల్సి ఉంటుందని, తొలగింపులు ఒక నియోజక వర్గంలో 0.1 శాతం కు మించి తొలగించాల్సి ఉంటే సిఈఓ గారి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పని సరి అని తెలిపారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ లో భాగంగా ఈవిఎం దేమాన్స్ట్రేషన్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ గా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశీలనలో ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలెక్టర్ సూచనలు మేరకు డిఆర్ఓ పెంచల కిషోర్ రాజకీయ ప్రతినిధులకు తుది ఓటర్ జాబితా ప్రచురణపై క్లైంలు అభ్యంతరాలు, ఫార్మ్ 6, 7,8, అనామలీలు, జంక్ క్యారాక్టర్లు తదితరాలపై వివరించారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ అదితి సింగ్, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, కోదండ రామిరెడ్డి, రామ్మోహన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరుపతియే రాజధాని

### కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్


కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్** :కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరుపతిని రాజధానిగా చేస్తామని అంతేకాకుండా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తిరుపతిని రాజధానిగా చేయాలని మాజీ ఎంపీ చింతామణి ఆకాంక్షించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో డాక్టర్ చింతామణి మాట్లాడారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలను వారి వైఖరిని తెలుపమని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే తిరుపతి రాజధానిగా చేయాలని ఆయన తెలిపారు. అందుకు కావలసిన సమగ్ర పరిస్థితులు తిరుపతికి నెలకొని ఉన్నాయని ఆయన తెలిపారు. ఏర్పేడు నుంచి రాపూరి వరకు లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అలాగే విశ్వవిద్యాలయాలు ప్రభు త్వాసుపత్రులు విద్యాలయాలు ఉన్నాయన్నారు. రాష్ట్రానికి ఎందరో ముఖ్య మంత్రిలు అధికారులకు వచ్చిన రాయలసీమ రాయల సీమ గానే ఉందని కనీసం కృష్ణ గోదావరి జిల్లాలను ఇక్కడికి. మళ్లించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . చంద్ర బాబు నాయుడు 14 సంవత్సరాలు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు పాలలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబుకు ఓట్లేసే ప్రజలు లేరని ఆయనకు తొత్తులైనమీడియా ముసుగులో ఉన్నాడని ఎద్దేవా చేశారు. చంద్ర బాబు నాయుడు కి పేదవాడు ఒక్కడు కూడా ఓటు వేయరని ఆయన జోష్యం. చెప్పారు. అలాగే చంద్రబాబు నాయుడు పేద మహిళ ద్రోహిని ఆయన విమర్శించారు కేంద్రంలో 370 సీట్లు వస్తాయి అని మోడీ ప్రకటన చేస్తున్నా రని అయితే 150 నుంచి 150 వరకు కూడా సీట్లు రావడం కష్టమని ఆయన విమర్శించారు. దేశంలో ధర లు విపరీతంగా పెరిగాయని ప్రజలు ఆకలి అప్పులు బాధలతో సతమత అవుతున్నారని ఆయన తెలిపారు. ప్రజల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉందని నిరుద్యోగులు ఉద్యోగ భద్రత లేక తిని తినక పనులు చేసుకొని జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మోడీ 10 సంవత్సరాల పాలనలో దేశ ప్రజల జీవితాలు అంధకారంలో మగ్గిపోయాయని ఆయన తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. వీర బ్రహ్మంగారు ఎప్పుడో కాలజ్ఞానం చెప్పడం జరిగిందని తిరుపతి రాజధాని అవుతుంది అని చెప్పారని అది నిజం చేయాల్సిన బాధ్యత రాయలసీమ వాసులకు ఉందని ఆయన ఘంటాపరంగా నొక్కి చెప్పారు. కాంగ్రెస్సు యువ నాయకులు యార్లపల్లి గోపి మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోను సన్మానించిన.... జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్,,



**రామచంద్రపురం,మేజర్ న్యూస్..** చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలంలో, ఎమ్మార్వోగా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఉషా రాణిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చంద్రగిరి ఇంఛార్జి దేవర మనో హర,మండల అధ్యక్షులు సంజీవి హరి. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూఇటీవల మండలంలో జరుగుతున్న వివిధ సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా, ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ అధ్యక్షులు శ్రీ యువ కిషోర్ మరియు సాయి యశ్వంత్ పాల్గొన్నారు.

### శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం, మేజర్న్యూస్:కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి



**రామచంద్రాపురం,మేజర్ న్యూస్..** ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రామచంద్రాపురం మండలంలో బుధవారం పర్యటించనున్నారని ఇప్పటికే పూర్తయిన ప్రభుత్వ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించనున్నారు అనంతరం"వై ఏపీ నీడ్స్ జగన్"లి కార్యక్రమంలో భాగంగా పంచాయతీలలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సీపీ జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం ప్రజలతో సమావేశం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలను వివరించున్నారని తమ తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం నియోజ కవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలతో పాటు తమ సొంత నిధులతో కష్టకాలంలో ఆదుకుంటుంటున్నారని ప్రజలకు ప్రభుత్వం సేవ చేసి ఉంటే మీ ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు పర్యటన వివరాలు ఈ విధంగా ఉంటాయనొలియజేశారు బుధవారం ఉదయం 9 గంటల నుంచి11 గంటల వరకు కట్టక్రింద వెంకటాపురం పంచాయతీలో రాములవారి ఆలయంలో సమీపంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సీపీ జెండాను ఆవిష్కరిస్తారు. ..ఉదయం 11 నుంచి 1 గం టల మధ్య సొరకాయలపాళ్యం సచి వాలయం పరిధిలో జెండా ఆవిష్క రణ.శ్రీ కృష్ణఆలయంలో సమావేశం .మధ్యాహ్నం 1 నుంచి 3 గ ంటల మ ధ్య నెన్నూరు సచివాలయం పరిది, లో జెండా ఆవిష్కరణ.. సమావేశం.. భోజనం ఏర్పాటు సాయంత్రం 5 నుంచి 7గంటల మధ్య సచివాలయం పరిధిలో జెండా ఆవిష్కరణ.. ధర్మ రాజు ఆలయ ంలో సమావేశం ఉం టుందని.8వ తే దీ ఉదయం 9 నుంచి 11 గంటల మధ్య మిట్టకండ్రిగ అం కాలమ్మ ఆలయంలో సమావేశం అ నంతరం కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 11 -1 గంటల మధ్య సమావేశం సి కె పల్లి లో 1- 3 గంటల మధ్య సచివాలయంలో జెండా ఆవిష్కరణ సమావేశం నెత్తకుప్పం శ్రీకృష్ణ ఆలయం లో 3- 5 గంటల మధ్య సమావేశం ఆఖరు గా సాయంత్రం 5-7 గంటల మధ్య వినాయక ఆలయం లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ం తెలిపారు ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి డిల్లీ భానుకుమార్ రెడ్డి,మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి

## సాయి మందిరం హుండీ ఆదాయం రూ.7.84లక్షలు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ...కొంకావీధిలోని సాయిబాబా మందిరంలో మంగళవారం చేపట్టిన హుండీ లెక్కింపు ద్వారా రూ.7,84,540లు ఆదాయం లభించింది. శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో మందిరంలో చేపట్టిన హుండీ లెక్కింపులో సాయిబాబా సేవా సమాజ్ గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, కార్పొరేటర్ కుడి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, పి.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, కార్యదర్శి మర్దం శివ, శ్రీను యాదవ్, రాజమణి అమ్మ,వెస్ట్ పోలీసులు, గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, సాయి భక్తులు చేపట్టారు.

## స్పెషల్ టాప్ స్కోర్స్ కానిస్టేబుల్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం.



**కల్లూరు మేజర్ న్యూస్...** ఎర్రచందనం స్మగ్లర్ల చేతిలో వాహనంతో ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన స్పెషల్ టాక్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకు ంటాయని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఫోర్స్ డిఐజి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి గణేష్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఐజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలి పారు. కానిస్టేబుల్ గణేష్ కు ఇద్ద చిన్నపిల్లలు ఉన్నారు. గణేష్ మృతదేహం వద్ద డిఐజి చిన్నపిల్లలను ఎత్తుకొని పిల్లలను బాగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రభుత్వం నుండి రావలసిన పరిహారాన్ని త్వరిత గదన ఇప్పిస్తామని అన్నారు. గణేష్ మృతదేహాన్ని స్వగ్రామం ధర్మవరానికి పంపడం జరిగింది . గణేష్ మృతదేహం వద్ద అతని భార్య పిల్లలు కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. ఏపీఎస్పీ బెటాలియన్ డి ఐ జి వెంట టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాసులు,, రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా, ఎస్సై నర్సింహులు, ఎస్సై రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జీవన విధానానికి ప్రతీక శ్రీరాముడు

### ఆర్ఎస్ఎస్ దక్షిణ క్షేత్ర సహ ప్రచారక్ శ్రీ భరత్ జి



**(తిరుపతి, మేజర్న్యూస్ బ్యూరో)** ..తిరుపతి లోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్య వర్గ సమావేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక మహా సంఘం (ఏబిఆర్ ఎస్ ఎం) జాతీయ సంఘటన కార్యదర్శి శ్రీ మహేంద్ర కపూర్ గారు ఏ బి ఆర్ ఎస్ ఎం 2024 అకడమిక్ క్యాలెండర్ అదేవిధంగా అయోధ్య లో నిర్మించిన నూతన బాల రాముని మందిరం సందర్భ ంగా జాగృతి వారం పత్రిక విడుదల చేసిన ప్రత్యేక సంచికను ఈ సందర్భంగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక గా పాల్గొన్న రాష్ట్రీయ స్వయం సేవక సంఘ దక్షిణాది రాష్ట్రాల క్షేత్ర సహ ప్రచారక్ శ్రీ భరత్ జి గారు మాట్లాడుతూ అయోధ్యలో నిర్మించిన దివ్య మైన ,భవ్యమైన బాల రాముని మంది రం భారత దేశ సమైక్యతకు ,సమగ్ర తకు, దేశ ఐక్యతకు నిదర్శనం అని మరియు, కుల, మత, వర్గ ,వర్ణ ,ప్రాంత భేదాలకు అతీతంగా జరిగిన కార్యక్రమం అని అయోధ్యలోని బాల రాముని మందిర నిర్మాణం ప్రపంచంలో భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచిందని అని పేర్కొ న్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా భారత దేశ సంస్కృతి ,చరిత్ర, సాంప్రదాయాలను చులకనగా చూస్తున్నటు వంటి కుహనా లౌకిక వాదులకు, భారత వ్యతిరేక విదేశీ శక్తులకు ఒక హెచ్చరిక అని అయోధ్యలో బాల రాముని మందిరం సందర్భంగా దేశ ప్రజలు చూపించి నటువంటి ఐక్యత దేశ సమైక్యత, సమగ్రత లకు చిహ్నం అని రాబోయే రోజులలో రాముని స్ఫూర్తిగా భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందని దీని కోసం దేశంలో ఉన్నటువంటి ప్రజలతో పాటు ప్రపంచంలో ఉన్నటువంటి భారతీయులందరూ కూడా అకుంఠిత దీక్షతో తమ తమ రంగాలలో కష్టపడి పని చేయాలని దీనిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్



## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిని ప్రభావతి మంగళవారం సందర్శించారు ఆరోగ్య కేంద్రంపై ఇటీవల వస్తున్న పలు విమర్శలపై అధికారిని సందర్శించడంతో ప్రాధాన్యత సంచరించుకుంది ప్రజా ఆరోగ్యం పై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు హెచ్ డి ఎస్ చైర్మన్ కళ్యాణ్ భరత్ కేంద్రంలో జరుగుతున్న పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు వైద్యాధికారుల సమయపాలన రోగులతో వ్యవహరించే తీరును ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై ఆయన రాత మూలకంగా వినతి పత్రాన్ని అందించారు అదేవిధంగా నూతన 108 వాహనం ఆరోగ్య కేంద్రం పరిధిలోని శిథిలావస్థకు చేరుకున్న భవనాలు కూల్చివేత,, ఏళ్ల తరబడి పేరుకుపోయిన పాత వస్తువుల వేలం పాటను గురించి ఆమెకు వివరించారు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను సందర్శించిన డిఎంహెచ్వో ప్రభావతి అధికారులపై మండిపడ్డారు పరిస్థితులపం వ్యక్తపదార్థాలు ఎక్కడపడితే అక్కడ కనిపించడంతో సిబ్బందిని నిలదీశారు అంతేకాకుండా పలు రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల అసహనాన్ని వ్యక్తం చేశారు ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేయకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం హెచ్వో వెంకటప్రసాద్ వాయిదా అధికారి పవన్ వైద్యులు పూజ ఉదయ్ కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్దే నా లక్ష్యం

### : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి స్పష్టం చేశారు. నగరంలో మంగళవారం కొర్లగుంటలో నాయిబ్రాహ్మణులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో, ఎమ్మార్ పల్లెలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ వారు, గెస్ట్ లైన్ పక్కన రాధేశ్యామ్ అపార్ట్ మెంట్ అసోసియేషన్, జీవకోన శ్రీనగర్ కాలనీ, ఆటోనగర్లో శ్రీవారినగర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్ పాల్గొని మాట్లాడారు. నాయిబ్రాహ్మణులకు, ఫోటో గ్రాఫర్కకు ఎల్లవేళలా అండగా ఉన్నామని, భవిష్యత్తులో కూడా మీకు ఏ సమస్య వచ్చినా మీ ముందు నిలబడి పరిష్కరిస్తానని మాటిస్తున్నానని అభినయ్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో మీ అందరి మద్దతు నాకు ఉండాలి, మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి నన్ను గెలిపిస్తారని అభ్యర్థిస్తున్నాను అని విజ్ఞప్తి చేసారు. తిరుపతి గురించి దేశమంతా మాట్లాడుకోవాలని ప్రతిక్షణం పరితపిస్తున్నానని, ఈ ఐదేళ్లలో తిరుపతిలో జరిగిన అభివృద్ధిని గతంలో ఎప్పుడైనా చూశారా, గత పాలకులు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే చేశారు కానీ నగరాభివృద్ధిని గాలికొదిలేశారని, ఆ నాయకులకు రాజకీయాలు తప్పితే ప్రజల బాగోగులు అవసరం లేదని, కానీ స్థానికుడిగా ఇక్కడే పుట్టి పెరిగిన వాడిగా నేను తిరుపతి అభివృద్ధికి కంకణం కట్టుకున్నానన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలతో పాటు అభివృద్ధిలో తిరుపతి గురించి దేశమంతా మాట్లాడుకోవాలని ప్రతి క్షణం పరితపిస్తున్నానని, ఇందుకోసమే మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టామని, త్వరలోనే 4వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి క్రైమ్ ఫ్రీ సిటీగా మారుస్తామన్నారు. అలాగే మన యువత స్థానికంగానే ఉపాధి పొందేలా ఐటీ కంపెనీలు తీసుకొచ్చే ప్రణాళికలు రూపొందించడం జరుగుతున్నదన్నారు. ఇవన్నీ జరగాలంటే రాబోయే ఎన్నికల్లో మీరంతా నాకు ఓటు వేసి అండగా నిలవాలని అభ్యర్థిస్తున్నానని భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.



### ఏప్రిల్ తరువాత..

## సీఎంగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం

### - తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2024 ఏప్రిల్ నెలలో చేపట్టనున్న ప్రమాణస్వీకారం రోజున ప్రజలు పెద్ద ఎత్తున పండుగ జరుపుకోనున్నారని తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టి సంక్షేమ ఫలాలు కొనసాగేలా ప్రజలు సంకల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చంద్రగిరి మండలంలో పిచ్చినాయుడు పల్లి, రాయలపురం, తొండవాడ, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయతీలలో తుడా ఛైర్మెన్ పర్యటించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని జనసందోహం నడుమ వేడుకగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు కేటాయించిన నిధుల జాబితా బోర్డ్‌ను ఆవిష్కరించారు. తొండ వాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం, దోర్నకంబాల లో రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ క్లినిక్ భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మోహిత్ రెడ్డి ప్రారంభించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యా, వైద్యంకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భావించి మెరుగైన విద్యను అందించేందుకు ఉపక్రమించారు. అందుకు నాడు - నేడు పథకం ద్వారా విద్యాలయాల ఆధునీకరణతో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా మౌలిక వసతులు కల్పించారన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను విద్యార్థుల దరి చేరుస్తున్నారు. అలాగే అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక పేరుతో బడుగు బలహీన వర్గాలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని తెలిపారు. గతంలో లేని విధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. పల్లె పల్లెలో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, అందుబాటులోకి 108 అంబులెన్స్‌లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సీఎం వైయస్ జగనమోహన్ రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడుగా.. రాబోయే ఎన్నికల్లో జగన్ అనే నిజాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతమంది కలిసివచ్చినా కూడా 2024 ఎన్నికల్లో ప్రజాభిమానం, ప్రజాదరణతో జగనన్న మళ్లీ సీఎం కావడం ఖాయం అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సమర్థవంతంగా సేవ చేశారు అనుకుంటేనే ఆయన తనయుడిగా చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని మోహిత్ రెడ్డి అభ్యర్థించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుండగా, 40 వేల మెజారిటీ ఇచ్చి అభిమానం చూపిన ప్రజల రుణం తీర్చుకోవాలని భావించారన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగనంత అభివృద్ధి చంద్రగిరిలో జరిగిందని చెప్పేందుకు గర్వపడుతున్నానని వెల్లడించారు. అభివృద్ధిలో ఆదర్శంగా చంద్రగిరి మండలంలో పంచాయతీలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. రాయలపురంలో రూ.7.94 కోట్లతో, పిచ్చినాయుడు పల్లిలో రూ.4.49 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.21.18 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ఇందులో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద అత్యధికంగా 400 మంది లబ్ధిదారులకు రూ.4.60 కోట్లు, 589 మందికి వైఎస్సార్ ఆసరా కింద రూ.3.14 కోట్లు, అమ్మ ఒడి పథకం కింద 295 మందికి రూ.1.28 కోట్లు అందించినట్లు వెల్లడించారు. తొండవాడలో రూ.10.08 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ. 20.75 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. పెన్షన్ కానుక కింద 445 మందికి రూ.4.97 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ మస్తాన్, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగరాజు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలి

### - ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాఘవులు



పశు సంవర్థక శాఖ కార్యాలయం ఆవరనలో నిరసన తెలుపుతున్న ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన డిఏ, పిఆర్సీ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాఘవులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పసు సంవర్ధక శాఖ కార్యాలయం అవరనలో జిల్లా అధ్యక్షులు రాఘవులు అధ్వర్యంలో ఎన్‌జీవో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే సరెండర్ లీవులు గత మూడు సంవత్సరాలుగా చెల్లించలేదు. ఇందులో భాగంగా నూతన పిఆర్సీ కమిటీ నియమించి ఆరు నెలలు గడిచిందని, వెంటనే ముప్పై శాతం ఐఆర్ మంజూరు చేయాలని ఏపీ ఎన్జీవో జిల్లా ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేసినట్లు రాష్ట్ర ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఏపీ జేఏసీ తీసుకొన్న నిర్ణయం మేరకు ఈనెల 14 నుండి ఉద్యమానికి సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి వి.జీ. రఘు తాలూకా కార్యదర్శి ఎన్వి ప్రసాద్, మదనపల్లి తాలూకా అధ్యక్షులు నరసింహారెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు మోసం చేసిన జగన్ రెడ్డిని ఇంటికి పంపాలి

**కుప్పం, మేజర్ న్యూస్:** జీడీ నెల్లూరు బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఘనంగా సత్కరించిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఖాజా పీర్ జాకీర్ ఉమర్ తదితరులు.ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం పరిశీలగులు గాజుల ఖాదర బాషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రావాలి. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలి. చంద్రబాబు రావాలి మైనార్టీల భవిష్యత్తు బాగుపడాలి అని ప్రతి ఒక్కరి నోట వినిపిస్తున్న మాట అని గాజుల ఖాదర్ బాషా తెలిపారు. గంగాధర్ నెల్లూరు సభ, రాష్ట్రంలో జరిగిన బహిరంగ సభలు చూసి జగన్ రెడ్డికి వెన్నులో వణుకు పుట్టిందని వారి ఎమ్మెల్యేలు వారి నాయకులే వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెబుతున్నారని తెలిపారు. వైసీపీ పార్టీకి ఎమ్మెల్యేలుగా నిలబడటానికి వైసిపి ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు కూడా శ్రద్ధ చూపడం లేదని చెప్పారు.చాలామంది వైసిపి ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



## మహిళా వర్సిటీకి రూ.25 లక్షలు గ్రాండ్ విడుదల




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐకి రెండవ దఫా రూ.25 లక్షల గ్రాంట్‌ను విడుదల చేసింది. డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐ న్యూఢిల్లీ, భారత దేశంలోని మహిళా విశ్వవిద్యాలయాల్లో మాత్రమే క్యూరీ ఏఐ కేంద్రాన్ని ఏర్పాటుకు అనుమతించింది. అందులో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఒకటి కావడం గర్వ కారణం. డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐ విడుదల చేసిన రూ.25 లక్షల గ్రాంట్లు క్యూరీ ఏఐ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతిని, డాక్టర్ పి.భార్గవి మంగళవారం యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్. రజని లకు గ్రాంటు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విసి భారతి మాట్లాడుతూ ఈ గ్రాంట్ కింద నిర్వహించబడే ఈవెంట్‌లు ఫ్యాకల్టీ ప్రాజెక్ట్‌లు, స్టూడెంట్స్ ఇంటర్న్‌షిప్‌లు, ఆగ్మెంటెడ్ రియాలిటీపై ఎఫ్‌డిపిలు, నేషనల్ కాన్ఫరెన్స్, విద్యార్థుల కోసం ఆగ్మెంటెడ్ రియాలిటీపై 3 నెలల సర్టిఫికేట్ కోర్సును వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐ సెంటర్ ప్రతినిధులు ఇతర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ డే



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో స్పోర్ట్స్ డేని ఘనంగా నిర్వహించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట పిఈటి డాక్టర్ ప్రభాకర్ రావు క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు శరీరానికి అవసరమని విద్యార్థులు చురుకుగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరిగా ఆడాలన్నారు క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఆ క్రమశిక్షణ లక్ష్యసాధనలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ఏజీఎం సురేష్ మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు ప్రతి ఒక్కరిలో పట్టుదల సాధించాలనే తపన అలబడుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రిన్సిపాల్ జమీల్ బాషా మాట్లాడుతూ మానసికోల్లాసం కోసం శారీరక ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన ఆలోచనలకు క్రీడలు తప్పనిసరి అన్నారు క్రీడా పోటీలలోని విజేతలకు సర్టిఫికెట్స్‌ను బహుమతులను ప్రధానం చేశారు. మార్స్ ఫాస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీన్ విజయ్ కుమార్ ప్రైమరీ ఇన్చార్జి యాస్మిన్ ఏవో కిషోర్ కుమార్ పిఈటి చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి తహాశీల్దార్‌గా నాగేంద్ర



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం నూతన తహాశీల్దారుగా జి.నాగేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఎలక్షన్‌లకు సంబంధపడి జరిగిన బదిలీల్లో ముదిగుబ్బ మండలం నుండి పెద్దపంజాణి మండలానికి బదిలీపై వచ్చారు. పెద్దపంజాణి మండలం తహాశీల్దారుగా ఉన్నా లోకేశ్వరరావు గంగవరంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా విఆర్వోలు, పెద్దపంజాణి తహాశీల్దారు కార్యాలయ సిబ్బంది నూతన తహాసిల్దార్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తహాశీల్దార్ నాగేంద్ర మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండలం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డికి సత్కారం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ కుమార్ రెడ్డిని సన్మానించిన రేణిగుంట సర్పంచ్ నగేషం, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలి యన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి సాలవతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## మాండలెజ్, మేజిక్ బస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల పోటీలు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాండలైజ్ పరిశ్రమ సహకారంతో బత్తలవల్లం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు. 6,7,8 తరగతులకు కబడ్డీ టోర్నమెంట్ విద్యార్థులకు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించారు. ఈ కార్యక్రమనందు ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరయ్య, పీడీ పవన్, మ్యాజిక్ బస్సు ప్రాజెక్ట్ స్టేట్ మేనేజర్ కొండపల్లి ఆనందరావు, క్లస్టర్ మేనేజర్ పాలకొండ ఆనంద్, కోఆర్డినేటర్ సుమంత్, కోచ్ సతీష్ కుమార్, మురళీకృష్ణ, సందీప్, కిరణ్, పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భక్షాల గాలిగోపురం వద్ద గాంధీ బొమ్మ మార్పు

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం భక్షాల గాలి గోపురం వద్ద ఆర్యవైశ్యులు చలమయ్య శెట్టి నిర్మించిన గాంధీ బొమ్మ మండపం స్థలాన్ని మార్పు చేసే దానికి స్థలాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబు పరిశీలించారు, దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బిక్షాల కార్యక్రమ వద్ద ఆర్య వైశ్యులు చలమయ్యే శెట్టి నిర్మించిన గాంధీ మండపాన్ని అదేవిధంగా అదే విగ్రహంతో గాలిగోపురానికి ఎడమవైపుకు గాలిగోపురానికి చివరి భాగంలో దేవస్థానం నిధులతో నిర్మించడానికి శ్రీకాళహస్తి మున్సిపల్ అనుమతి తీసుకుని మున్సిపల్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ అనుమతులు కూడా కోరినట్లు. ఈ గాంధీ బొమ్మను మార్చుడం దేనికంటే వాహనాల మండపం పుణం నిర్మాణ పనులు 2017 పనులు ప్రారంభించి ఇప్పటివరకు పున్న నిర్మాణం కాకపోవడం కారణం వాహనం మండపానికి పైకి ఏ ఒక్క బండరాయిని తీసుకువెళ్లాలంటే ఈ గాంధీ బొమ్మ దెబ్బతింటుందని కారణంగా వాహన మండపం పున్న నిర్మాణ పనులు ఆగిపోయినాయి. అదేవిధంగా ఈ వాహన మండపం పనులు ముక్కాల భాగం పూర్తి చేసుకుని కాల్ భాగం పనులు మాత్రమే జరగాల్సింది ఉంది కాబట్టి అధికార దృష్టికి తీసుకురావడం జరిగింది. అధికారులు కూడా వెంటనే మండపని మార్చడానికి అనుమతులు ఇచారన్నారు. అదేవిధంగా మొదట గాంధీ మండపాలు నిర్మించి తర్వాత ఇక్కడ ఉన్న గాంధీ బొమ్మను తీసుకువెళ్లి నూతన మండపంలో ఏర్పాటు చేస్తున్నామని పట్టణ ప్రముఖులకు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు పత్రిక రూపాన తెలియజేస్తున్నామని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ శివ కిషోర్, మున్సిపాలిటీ డిఈ లలిత దేవస్థానం అధికారులు, శ్రీకాళహస్తి మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్య, ఉద్యోగ విజయ సోపాన యాత్ర



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** విద్యార్థులందరూ చాలా చక్కగా చదువుతున్నారు, అంచెలంచెలుగా ఎదుగుతున్నారు కానీ ఉద్యోగం పొందడంలో వెనకబడుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ బృహత్తర కార్యక్రమం చేయతలపెట్టింది. గత ఏడాది తిరుపతి జిల్లాలోని సుమారు 11,930 విదార్థులకు అవగాహన కల్పించారు. ఈసంవత్సరం ఈ యాత్ర తిరుపతి జిల్లా నుండి ప్రారంభమై చిత్తూరు, అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాల, కస్తూర్బా పాఠశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గిరిజన సంక్షేమ వసతి గృహాలలో గల విద్యార్థిని, విద్యార్థులు దశ, దిశా నిర్దేశం కోసం అవగాహన కల్పిస్తూ నేడు చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవ గాహనా సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పైడి అంకయ్య మాట్లాడుతూ సంకల్పం గట్టిగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. విద్యార్థిని విద్యార్థులకు మార్గదర్శి బుక్ లెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, ఉపాధ్యాయ బృదం, సిరివెల్ల బాషా, మునిలక్ష్మమ్మ, ఉత్తరాదిగీత తదితరులు పాల్గొన్నారు.

# మునెమ్మకు ఆర్థిక సాయం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో గాయపడిన కార్వేటినగరం మండలం డిఎం పురం గ్రామానికి చెందిన మునెమ్మకు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ ఆదేశాల మేరకు మంగళవారం చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలాజీ రూ.35 వేలు ఆర్థిక సహాయం అందించారు. జనవరి 25న ఎస్ఆర్‌పురం జట్టుతో తలపడిన మునెక్కకు గాయాలు కావడంతో వైద్య చికిత్స నిమిత్తం జిల్లా యంత్రాంగం తరపున చిత్తూరు ఆర్‌డిఓ, జిల్లా స్పోర్ట్స్ అధికారులు రూ.35 వేలు మునెమ్మ భర్తకు తన స్వగ్రామం డిఎం పురంలోని తన ఇంటి వద్ద అందజేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడా కారిణిని పరామర్శించిన వారిలో కార్వేటినగరం తహాశీల్దార్ పుష్పవతి, ఎంపీడీవో మోహన్ మురళి, సంబంధిత అధికారులు వున్నారు.

## ఓటర్లపట్ల అవగాహన

గుడిపాల, మేజర్‌న్యూస్: గుడిపాలలో చీలపల్లి గ్రామపంచాయతీ నందు వెలుగు సిసి లోకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన భారత పౌరులు ఎవరికైనా ఓటు హక్కు లేకపోతే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటును ఎలా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. కొత్త ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. సచివాలయాల ద్వారా తమ ఓటు ఉన్నది లేదో, అన్నది తెలుసుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ లోకనాథ్ రెడ్డి, సంఘమిత్ర, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సంఘం సభ్యులు

## బహుజన కులాల పాలన రావాలి

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** బహుజన కులాల పాలన రావాలి, రెండు కులాల కుటుంబ పాలన పోవాలి అనే నినాదంతో బహుజన పార్టీ పనిచేస్తుందని బీఎస్పీ నాయకులు స్పష్టం చేశారు. బహుజన పార్టీ రాజ్యాధికార సాధన లక్ష్యంగా ముద్రించిన గోడ పత్రికలను మంగళవారం చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక శాతం కలిగిన బహుజనులను పాలకులు విస్మరిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆ రెండు కులాలు మాత్రమే రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని, ఎస్సీల సంక్షేమాన్ని విస్మరిస్తోందని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ అధికారమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్, జిల్లా ఇంఛార్జిలు శివాడి గోవిందు, సంగీతం సిద్దయ్యను మూర్తి, అసెంబ్లీ అభ్యర్థులు కాణిపాకం నాగేశ్వరరావు, పొదుటూర్ భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భసుధ, కోశాధికారి కుమారస్వామి, చిత్తూరు అసెంబ్లీ ఇన్చార్జి బ్రాహ్మణపల్లె లోకనాధం, అసెంబ్లీ అధ్యక్షులు, వళత్తూరు ఉదయ్ కుమార్, పూతలపట్టు అసెంబ్లీ కన్వీనర్, మద్దెల బాబు, పోలవరం హరి, పలమనేరు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసులు, పలమనేరు అసెంబ్లీ అధ్యక్షులు సురేంద్ర, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి గణేష్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్, జిల్లా సీనియర్ నాయకులు, విశ్వనాథం, వానాద్రి, ఐరాల మండల అధ్యక్షులు ఐకుట్టి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు గోవర్ధన్, చిత్తూరు అసెంబ్లీ నాయకులు గురునాధం, ద్వారక, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి విజయ్ కుమార్

# తిరుపతి రూరల్ మండల తహశీల్దార్‌గా మహబూబ్ చాంద్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ తహశీల్దారుగా మహబూబ్ చాంద్ మంగళ`వారం బాధ్యతలు స్వీకరించారు. మదనపల్లి తహశీల్దారుగా పనిచేస్తున్న ఈమె బదిలీపై తిరుపతి రూరల్ మండలం వచ్చారు. 2013లో తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె గత 10 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో మండల ప్రజలకు సేవలు అందిస్తున్నారు. 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈమెను మదనపల్లి మండలం నుంచి తిరుపతి రూరల్ మండలానికి బదిలీ చేశారు. గత 2019 ఎన్నికల్లో నగిరి తహశీల్దార్‌గా పనిచేస్తూ ఈమె అందరి మన్ననలను పొందుతూ శాఖలో ఆమె ఓ గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఆమె సేవలను తిరిగి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి రూరల్ మండలానికి తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ఎన్నికల నిర్వహణలో నిజాయితీగా పనిచేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య ఇలాంటి వ్యక్తి తిరుపతి రూరల్ మండల తహసిల్దారుగా రావడం పట్ల రెవెన్యూ సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైయస్సార్ సిపి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 16వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన భారత్ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రైతు సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి జనార్ధన్, పుంగనూరు పట్టణ కార్యదర్శి కే.రామమూర్తిలు తెలిపారు. చౌడేపల్లి మండల ఎలక్ట్రానిక్ మీడియా పత్రిక విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి మోడీ జోడీలు జట్టుగా ఏర్పడి దేశంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎవరు కూడా సంతోషంగా ఉన్నటువంటి పరిస్థితి లేదని తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పైన అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 16 న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతిభ చాటిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** అగస్టియా ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సినాప్సిస్ కంపెనీ సంయుక్తముగా పలమనేరు మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజీలో ఫిబ్రవరి 1 నుండి 3 వ తేదీవరకు నిర్వహించిన అన్వేషణ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ 2023 -24 లో సుమారు 30 నమూనాలు పైగా పాల్గొన్నాయి. అందులో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరచారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో మూడవ సంవత్సరం చదువుతున్ననందన్, రమేష్ సూర్య, జెడ్పిహెచ్ఎస్ గుడ్లనాయనపల్లి చెందిన విద్యార్థులు ఇందు, దినేష్ బృందం అధ్యాపకులు డా.సంతోష్ బి పంజాగల్ ఆధ్వర్యములో సంయుక్తంగా రూపొందించిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు డివైస్ ఫర్ సాయిల్ మొయిచుర్ ప్రిడిక్షన్ ఇన్ అగ్రికల్చర్ అనే నమూనా జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 12,000ల నగదు బహుమతిని గెలుచుకున్నారు. అలాగే కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న వరుణ్ కుమార్, రాంనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ కొత్తఇండ్లు చెందిన ప్రితికా, ఆషిక విద్యార్థులు బృందం అధ్యాపకులు ఎం.లక్ష్మిపతి ఆధ్వర్యములో సంయుక్తంగా రూపొందించిన ఇన్ డోర్ ఎయిర్ మానిటరింగ్ అండ్ అలెర్ట్ అనే నమూనా జిల్లా స్థాయిలో నాల్గవ స్థానములో నిలిచి రూ.7, 500ల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ రెండు నమూనాలు రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక చేయబడినాయి. నాల్గవ సంవత్సరం చేదువుచున్న నాగి రెడ్డి, పవన్ కుమార్ బృందం సిఎస్ఇ విభాగాధిపతి డా లోకేష్, ఈసి ఈ విభాగాధిపతి డా జీ.ఎన్. కోదండరామయ్య ఆధ్వర్యంలో అనిమల్ రేపేలెంట్ ఫర్ ఫార్మర్స్ అనే నమూనాతో కన్సోలేషన్ ప్రైజ్ కింద ద్వితీయ బహుమతిగా రూ.2000ల నగదు బహుమతిని గెలుచుకొన్నది అని తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత నాగరాజ్, కళాశాల వైస్ చైర్మన్ డా సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డా ఎస్ సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా ఎస్.భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా జి.ఎన్. కోదండరామయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## జగనన్న వెంటే.. మేమంతా.. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నిరుపేద కుటుంబంలో పెద్ద కొడుకులా.. ప్రతి అక్కా చెల్లెళ్ల ఆర్థిక కష్టాలు తీర్చి మహిళలే మహారాణులు కావాలన్న లక్ష్యంతో పరిపాలించిన సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభ్యర్థించగా జగనన్న వెంటే మేమంతా ఉంటామంటూ గ్రామస్తులు హామీ ఇచ్చారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేట పంచాయతీ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దొంగ బోగస్ ఓట్లకి ఆద్యుడు చెవిరెడ్డే

- రాష్ట్రంలో మొదటి స్థానంలో చంద్రగిరి
- ఏకంగా ఓక్కో వ్యక్తికి నాలుగు ఓట్లు
- ఇంకా కొనసాగుతున్న ఓట్ల పరంపర
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి...

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో ఇంకా దొంగ ఓట్లు నమోదు పరంపర కొనసాగుతోందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆమె దొంగ, బోగస్ ఓట్లు ఏరివేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఓటమి భయంతో దొంగ ఓట్లు నమోదు చేయిస్తున్నారని ఆమె పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. గత 7 నెలలుగా ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేయడంతో 22వేలు ఓట్లు రిజెక్ట్ చేశారని మళ్లీ వేల సంఖ్యలో దరఖాస్తులు పుట్టుకు వస్తున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా ఒక్కో వ్యక్తికి 4 ఓట్లు గుర్తించామని చెప్పారు. ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి ఏం సందేశం ఇస్తున్నారని ఎమ్మెల్యేను నిలదీశారు. గత యాడాది ఏప్రిల్ నుంచి 22వ తేదీ జనవరి 2024 వరకు 127406 ఓట్లు దరఖాస్తు చేయగా 44, 826 ఓట్లు రిజెక్ట్ చేశారని చెప్పారు. 78018 ఓట్లు ఆమోదించారని అన్నారు. ఇంకా 45 62 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ స్థాయిలో ఓట్లు ఆమోదించడంతో రాష్ట్ర చరిత్రలో చంద్రగిరి మొదటి స్థానంలో నిలిచిందని ఆమె మండిపడ్డారు. పది మందికి కనిపించే ఆయన రూపం వేరని.. ఎవ్వరికి తెలియని అసలు రూపం వెరే ఉందన్నారు. అలాగే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఓటర్ల తుది జాబితా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్‌ను కోరారు.

# రిపబ్లిక్ ఫరేడ్‌లో ఎన్‌సీసీ గ్రూప్‌కు పతకాల పంట

**ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకున్న తిరుపతి వాసి శ్రీనాథ్**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరుపతి ఎన్‌సిసి బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధాని చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగిందని 29 ఏపి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మనీష్ ఆస్తాన ఓ ప్రకటనలో తెలిపారు. రిపబ్లిక్ పెరేడ్లో ఎన్సిసి తిరుపతి గ్రూప్లో వివిధ విభాగాలకు చెందిన 10 మంది కేడెట్లు పాల్గొని తమ ప్రతిభను చాటారన్నారు. జి లోహిత్, చిట్టేష్ రావ్ లు ఈక్వెస్ట్రియన్ ఈవెంట్లలో బంగారు పతకాలు సాధించగా, ఎయిర్ విభాగంలో ఆ విభాగం కేడెట్ తరుణ్ తేజ కాంస్య పతకాన్ని స్వంతం చేసుకున్నాడన్నారు. 29 ఏపి బెటాలియన్కు చెందిన ఎస్ శ్రీనాథ్ జూనియర్ కేటగిరీలో ఉత్తమ ఆర్మీ కేడెట్గా ఎంపికై ప్రధాని మోడీ చేతుల మీదుగా మెడల్ ఆఫ్ హానర్ ను అందుకుని అరుదైన గౌరవాన్ని పొందాడన్నారు. శ్రీనాథ్ తిరుచానూరులోని ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్లో 9వ తరగతి చదువుతూ గత రెండు సంవత్సరాలుగా ఎన్సిసిలో శిక్షణ పొందుతున్నాడన్నారు. 2023 సెప్టెంబర్లో జరిగిన ఆల్ ఇండియా థాయ్సైన క్యాంప్లో శ్రీనాథ్ స్వర్ణ, కాంస్య పతకాలను సాధించాడు. శ్రీనాథ్ కు 29 ఏపి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మనీష్ ఆస్తాన, తిరుపతి గ్రూప్ ఎన్సిసి కేడెట్లు,ఎడిఫై స్కూల్ సిబ్బంది రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మనీష్ ఆస్తానా మాట్లాడుతూ శ్రీనాథ్ పట్టుదల, అంకితభావం, కృషి, ప్రతిభ ఎన్సిసిలో శిక్షణ పొందుతున్న వారికి స్ఫూర్తిదాయకమైనవన్నారు. ఏపి ఎన్సిసి గ్రూప్ కేడెట్ ప్రధాని చేతుల మీదుగా అరుదైన గౌరవం పొందడం తిరుపతి ఎన్సిసి గ్రూప్ చరిత్రలో ఇదే ప్రథమమన్నారు. గ్రూప్ కమాండర్ కల్నల్ యోగేష్ దుంగ్రకోటి అవార్డులు సాధించిన కేడెట్లను అభినందించి అతి చిన్న వయసులో ప్రధాని చేతుల మీదుగా అవార్డును అందుకున్న శ్రీనాథన్ ను ఆదర్శంగా తీసుకుని తిరుపతి గ్రూప్‌కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# సమర్థవంతమైన నాయకులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** గ్రామాలలో ప్రజల అవసరాలను గుర్తించి, తీర్చే వ్యక్తులకే మీ ఓటు వేయండి అని సామాజిక కార్యకర్త, స్వచ్ఛత్ ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ మావూడూరు మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. కనీసం కొన్ని మండలాలలో శ్మశాన వాటికలు లేవని, కనీసం రోడ్డు సదుపాయం కూడా లేదు అని ఆవేదన చెందారు. సత్యవేడు నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కూడా ఎంతవరకు ప్రజలకి సేవ చేశారన్న విషయం ప్రజలకు తెలుసు అన్నారు. పదవుల కోసం ఆశించడం కాదని, ప్రజాసేవ చేయాలని చురక తగిలించారు.వరదయ్యపాలెం మండలంలో పదికి పైగా గ్రామాలలో శ్మశాన వాటికలు లేవని,ఉన్న వాటికి రోడ్డు సదుపాయాలు లేవన్నారు. నియోజకవర్గ పరిస్థితి కూడా అలానే ఉందన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ ,కె.వి.బి పురం,సత్యవేడు, నారాయణవనం, పిచ్చాటూరు తదితర మండలాలలో కూడా పరిస్థితి ఇలానే ఉందన్నారు. మనిషి బతికున్నప్పుడే కాదు,ఆ వ్యక్తి మరణించినా కూడా ఆ వ్యక్తికి గౌరవం ఇవ్వాలని అన్నారు. ప్రజలకు సేవ చేయలేని,మనుషులకే అవసరం లేని నాయకులు ఎందుకు అన్నారు. రహదారులు కూడా చాలా దారుణంగా ఉన్నాయన్నారు. తడ నుండి శ్రీకాళ హస్తి రోడ్డు కూడా రోడ్డు సక్రంగా లేదన్నారు. చిన్న పాం దూరు-నాగలాపురం రోడ్డు కూడా సరిగ్గా లేదన్నారు. వరదయ్యపాలెం నుండి సత్యవేడు రోడ్డు కూడా మరమ్మ తులు చేస్తున్నారే కానీ అంతంత మాత్రంగానే ఉందన్నారు. ప్రతి మండలంలో కూడా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నారు. వాళ్ళ అవసరాల కోసమే కొందరు నాయకులు ప్రజలను వాడుకుంటున్నారే కానీ,ప్రజల సమస్యలను తెలుసుకునే వారు స్వల్ప సంఖ్యలో ఉన్నారన్నారు. ధనబలం, ఆధిపత్య బలంతోనే, రాజకీయ నాయకులుగా చలామని అవుతూ, ప్రజాధనాన్ని దోచుకు తినేందుకు కొందరు తయార య్యారన్నారు. ఇలాంటి రాజకీయ నాయ కులు ఎం దుకు అని ప్రశ్నించారు. ప్రజలారా మేల్కోండి, రాబోయే ఎలక్షన్‌లో ఓటు కోసం వచ్చిన వ్యక్తులను ఏం పని చేశారని ప్రశ్నిం చండి అన్నా రు. మీ ఓటు విలువను చూపించే సమయం త్వరలో ఉందని, ఓటరు తన సత్తా చాటుకోవాలని మోహన్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్ 2 మెటీరియల్ పంపిణీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ సిఈడియం ద్వారా గ్రూప్ టూ విద్యార్థుల కొరకు అంజుమన్ తరఖీ ఉర్దూ చొరవతో చిత్తూరు నగరంలోని ముస్లిం మైనారిటీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక ఖాజీ పాటశాల అవరనలో జిల్లా ప్రభుత్వ ఖాజీ సయ్యద్ కమాలుల్లా జూహూరి మైనారిటీ అధికారి చెన్నారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సయ్యద్, కో ఆప్షన్ మెంబర్ ఆను, డివిజన్ ఖాజి సయ్యద్ నయీముల్లా, అంజుమన్ సభ్యులు అబ్దుల్ ఘని, అబ్దుల్ రషీద్, అబ్దుల్ గఫ్ఫార్, అక్మల్ ఖాన్, మోహిద్, గులాం రసూల్, ఉపాధ్యాయ నాయకులు మునీర్ అహ్మద్, ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్ టూకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థికి స్టడీ మెటీరియల్ అందజేస్తున్న చెన్నారెడ్డి



## సమయపాలన పాటించని
# అధికారులపై చర్యలు తప్పవు

### - ఎస్వీయూ పరీక్షల విభాగాధికారులతో విసి సమీక్ష

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగంతో ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సంబంధిత విభాగ అధికారులకు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. పరీక్షల విభాగంపై వస్తున్న విమర్శలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రశ్నాపత్రాల మూల్యాంకనం, ఫలితాల విడుదల జాప్యానికి కారణాలను తెలుసుకుని, పరీక్ష జరిగిన రెండు నెలల్లో ఫలితాలు, మార్కుల జాబితాలతో సహా విద్యార్థులకు అందాలని ఆదేశించారు. పరీక్షల విభాగంలో సర్టిఫికేట్లకోసం విద్యార్థులు పడిగాపులు కాస్తున్నారని, ఎవరి సీటు దగ్గర పాత తేదీలతో మార్కుల జాబితాలు, ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికేట్లు కనిపించ కూడదని, సర్టిఫికేట్ ఇవ్వడంలో కావాలని జాప్యం చేసినట్లుగా తన దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు సహకరిస్తూ, స్నేహభావంతో త్వరితగతిన పనులు చేయాలని, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ సమీక్షాసమావేశంలో పరీక్షల డీన్ ఆచార్య కిశోర్, పరీక్షల నియంత్రణాధికారి దామ్లానాయక్, పరీక్షల విభాగ డిఆర్ లు, ఏఆర్.లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## వాయు లింగేశ్వర దేవాలయంలో
# లీకేజీ నియంత్రణకు చర్యలు

### - శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అతి పురాతనమైన వాయు లింగేశ్వర దేవాలయంలో గత వర్షాకాలంలో అధిక లీకేజీలను కారణంగా ఈ లీకేజీలు అరికట్టడానికి పూణేకి చెందిన ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అధినేత బి వెంకటేశ్వరరావు వారి సొంత నిధులతో లీకేజీలకు అరికట్టడానికి చర్యలు చేపట్టారు. పూణేకి చెందిన నిపుణులు కూడా పరిశీలించినారు. ఈ పరిశీలనలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గత వర్షాకాలంలో దేవాలయం లోపల అంతట అధికంగా లీకేజీలు ఏర్పడింది ఆ లీకేజీలు నియంత్రణకు దేవస్థానమే నిధులు మంజూరు చేయాల్సిందిగా పాలకమండలి సమావేశంలో తీర్మానం చేశారు. అయినప్పటికీ పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో పూణేకి చెందిన ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల 60 లక్షల సొంత నిధులతో పురాతనమైన దేవాలయాలు కాపాడే పద్ధతిలో కాంక్రీట్ సిస్టం కాకుండా స్పటిక బెల్లం, గళ్ళ సున్నము, కరక్కాయ, శురికి, మెత్తటి ఇసుక వీటి మిశ్రమతో ఈనెల 18వ తేదీ పనులును ప్రారంభించడం దానికీ కూడా సిద్ధమయ్యి పూణేకి చెందిన నిపుణులు కూడా పంపించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వారి పరిశీలన కూడా లీకేజీ నియంత్రణకు కావాల్సిన చర్యలు ఏ విధంగా చేపట్టాలని పరిశీలించినారు. అదేవిధంగా గతంలో వారు కూడా అనేక పురాతనమైన దేవాలయాలు కూడా పునరుద్ధించినారు కాబట్టి వారికి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ



అధికారులు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలగా లీకేజీ నియంత్రణ పనులు నిలిచిపోతా ఉంటే ఈ యొక్క కార్యక్రమానికి మునిరత్నం రెడ్డి అనే మిత్రుడు ద్వారా ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ యొక్క విషయంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ లీకేజీలు నియంత్రణ పూర్తి అయితే ఇంకా వంద సంవత్సరాలు వరకు ఎటువంటి లీకేజీలు ఉండదు మన దేవస్థానము కూడా పటిష్టంగా ఉంటుందని అన్నారు. అతి తొందరలోనే కార్యక్రమాన్ని పూర్తిచేసి ఆరు నెలలు కాలంలో పూర్తిగా దేవస్థానం పైభాగం మొత్తం లీకేజీల పనులు జరుగుతాయని తెలిపారు. అందుకు దాదాపు 6 ఇంచులు వేస్ట్ మెటీరియల్ అన్నిటిని కూడా తొలగించి పనులను చేపట్టుతున్నారు. ఈశాన్యంలో పూజలు జరిపి నైరుతి దిక్కున స్టార్ట్ చేసే విధంగా ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూకరత్నమ్మ ఏఈఓ ధనపాల్, ఏఈ శివ కిషోర్, పూణేకి చెందిన నిపుణులు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా.. 27 మందికి గాయాలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్సు బోల్తా పడి 27 మందికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి



తిరునామలై నుండి తిరుపతికి చిత్తూరు డిపో, 2 బస్సు 150 బైపాస్ రోడ్డు బాలాజీ డైరీ వద్ద తిరుపతికి వస్తూ ఉండగా రాంగ్‌రూట్లో ఎదురుగా టిప్పర్ లారీవస్తూ ఉండగా దానిని గమనించిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కన్నయ్య ఎడమవైపు తిప్పడంతో ఖాళీ స్థలంలో బస్సు బోల్తా పడింది. బస్సులో ప్రయాణికులు 42 మంది ప్రయాణిస్తూ ఉండగా బస్సులో ప్రయాణిస్తున్న 27 మందికి తీవ్ర గాయాలు అయినవి. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి 108 వాహనం ద్వారా రుయా హాస్పిటల్.కు తరలించారు. అదేవిధంగా ఈ

### క్షతగాత్రులను 108 ద్వారా రూయకి తరలింపు

విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి అనంతరం గాయలైన వారిని పరిశీలించేందుకు రుయా హాస్పిటల్ కి వెళ్ళారు. ఇదిలా ఉండగా టిప్పర్ లారీ నిల్పకుండా అతివేగంగా వెళ్ళిపోయారు. దీనిపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎస్సై నాగేంద్రబాబు తెలియజేశారు.



# ప్లాస్టిక్ వినియోగంపై ఆగ్రహం

### - నిబంధనలు పాటించని షాపులు సీజ్‌కు ఆదేశం
### - దుకాణదారులను కమిషనర్ అదితి సింగ్ హెచ్చరిక

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరునగరలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారు. తిరుపతిలో ఏ షాపుకు వెళ్లి చూసిన అక్కడ ప్లాస్టిక్ వినియోగిస్తున్నారు అన్న విషయం కళ్ళుకు కట్టినట్టు కనిపిస్తుంది. అయితే గతంలో తిరుపతి నగర పరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు నిషేధిస్తూ అమ్మకాలను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కానీ కొంతమంది ఉద్దేశపూర్వకంగా తమ స్వార్థం కోసం పవిత్రమైన పుణ్యక్షేత్రంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తూ... కార్పొరేషన్ కు తలనొప్పిగా మారారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేషన్ కమిషనర్ ప్లాస్టిక్ వినియోగంపై కన్సెంట్రేట్ చేసి సూర్యుడు ఉదయించక ముందే అధికారులతో కలిసి నగరాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ ప్లాస్టిక్ వినియోగిస్తున్న షాపులకు జరిమానాలు విధించి, ప్లాస్టిక్ కట్టడకి కృషి చేస్తున్నారు. నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించని షాపులను సీజ్ చేయాలని కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఐదు గంటకే మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పరిశుధ్యంపై నేరుగా వెళ్లి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంలో కొన్ని దుఖాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ షాపులను కమిషనర్ పరిశీలించారు. కపిలతీర్థం రోడ్డులో అలిపిరి పోలిస్టేషన్ ప్రక్కన వున్న కూల్ డ్రింక్ షాప్‌లో నిబందనలకు విరుద్దంగా విక్రయిస్తున్న ప్లాస్టిక్ వాడకంపై



ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ షాపును సీజ్ చేయమని హెల్త్ అధికారులను ఆదేశించారు. పలు షాపుల వద్ద గ్లాసులు, చెత్త వ్యర్థలు వుండడంతో వారి చేతనే వాటిని శుభ్రం చేయించారు. మళ్లీ ఈ విధంగా రోడ్డుపై విచ్చలవిడిగా ప్లాస్టిక్ కనిపిస్తే భారీ జరిమానాలతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పలు ప్రాంతాలలో దుకాణాలను పరిశీలించి సింగిల్ యూజ్ నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మిన, ఉపయోగించిన జరిమానాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా 42, 44 మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను పరిశీలించారు. ఫిష్ మార్కెట్ నుండి లీలామహాల్ సర్కిల్, అక్కడి నుండి కపిలతీర్థం వరకు, అక్కడి నుండి అలిపిరి వరకు పరిసరాలను పరిశీలించారు. స్కావెంజర్స్ కాలనీ వద్ద వున్న జంతు కళేబారాసాలను పరిశీలించి ఆ ప్రాంతన్ని పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ కార్మికులకు సూచించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫిసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు.

# మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో సర్పంచులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని సర్పంచులు ఎంపీటీసీలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన చిత్తూరు జిల్లాకు చెందిన ఎంపీటీసీలు సర్పంచ్లను మంగళవారం మంగళగిరి పోలీసులు అరెస్టు చేశారు. స్టేషన్ ముందు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, సర్పంచులు ఎంపీటీసీలు బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే దాకా తమ పోరాటం ఆగదని మరింత ఉధృతం చేస్తామని సుబ్బరామయ్య హెచ్చరించారు. తమ డిమాండ్ల సాధన కోసం వచ్చిన తమని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కిరణ్ యాదవ్ మునిష్ శ్రీనివాసన్ సురేష్ వెంకటకృష్ణ మనీ చంద్రలు ఉన్నారు.



## గంగాధర నెల్లూరులో

# 'రా! కదలిరా!!'












## చంద్రబాబు పర్యటన దృశ్యమాలిక



# పోలీస్ శాఖకు 50 ద్విచక్ర వాహనాలు అందజేత



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ ...**ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపెనీ హీరో మోటార్స్ 50 ద్విచక్ర వాహనాలను పోలీస్ శాఖకు విరాళంగా అందజేసింది. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో మంగళవారం హీరో మోటార్స్ కార్పొరేట్ హెడ్ కిరణ్, పృథ్వీ హీరో షో రూమ్ ఎండి మోహన్ రెడ్డి హీరో మోటార్స్ యాజమాన్యం తరపున కార్పొరేట్ సామజిక భాద్యత లో భాగంగా అధునాతన 50 హీరో గ్లామర్ ద్విచక్రవాహనాలను జిల్లా పోలీసు శాఖకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లులో పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి, శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో తమ సొంత వాహనాలను ఉపయోగించడం తరచుగా జరుగుతూ ఉందన్నారు. ఈ విషయాన్ని గమనించిన శ్రీసిటి ప్లాంట్ హీరో మోటార్స్ కంపెనీ యాజమాన్యం వారు శాఖాపరమైన అనుమతితో నేడు 50 అదునాతమైన ద్విచక్రవాహనాలను పోలీస్ శాఖకు ఇచ్చారని చెప్పారు. వీటి వలన పోలీసు శాఖ దినసరి విధుల్లో భాగంగా పగటి, రాత్రి గస్తీలకు, విసిబుల్ పోలీసింగ్, లా, ఆర్డర్ ఎన్ఫోర్సుమెంట్, దిశా పెట్రోలింగ్ లను మరింత శక్తివంతంగా నిర్వర్తించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఈ పెట్రోలింగ్ వాహనాలను తమ సొంత వాహనము లాగా కాపాడుకుంటూ మరింత సమర్థవంతంగా ఎన్ఫోర్సుమెంట్ విధులను పెంచాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర పోలీసు శాఖకు ఇప్పటికే 200 ద్విచక్ర వాహనాలను కేటాయించిన హీరో మోటార్స్ యాజమాన్యంకీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందులో నుండి మన తిరుపతి జిల్లాకు పెద్దపీట వేసి ఇప్పటి వరకు 150 ద్విచక్ర వాహనాలను కేటాయించి, అన్నింటికీ అదనంగా పోలీసు సైరెన్, బ్లూ, రెడ్ కలర్ ఇండికేటర్లు, మైక్, ఫ్రంట్ ప్రొటెక్షన్ గ్లాస్ వంటివి బిగించి ఇచ్చుటకు చొరవ తీసుకున్న పృథ్వీ హీరో షో రూమ్ ఎండి మోహన్ రెడ్డి, హీరో మోటార్స్ కార్పొరేట్ హెడ్ కిరణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. హీరో మోటార్స్, డీలర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా పోలీసులు నిత్యం ప్రజా సేవలో తలమునకలు అవుతున్నా, తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు అహర్నిశలు సమర్థవంతంగా భద్రతను కల్పిస్తున్నారు. అలాంటి జిల్లా పోలీస్ శాఖకు మా వంతు సహాయంగా సిఎస్ఆర్ లో భాగంగా హీరో మోటార్స్ సంస్థ ద్వారా ఈ రోజు 50 వాహనాలను అందజేసి, వారి సేవలో మమ్ములను కూడా భాగస్వామ్యం చేసిన జిల్లా పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, రాజేంద్ర, శివరామిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ దేవరాజ్ మనీష్ పాటిల్, డిఎస్పి లు భాస్కర్ రెడ్డి ఎస్బి, సురేంద్ర రెడ్డి, నరసప్ప, శ్రీనివాస రెడ్డి, రవీంద్ర రెడ్డి, చంద్ర శేఖర్, చిరంజీవి, ఎం.టి.ఓ రెడ్డప్ప రెడ్డి, సిఐలు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కాపుల పరువు తీయవద్దు...!

### కాపు నాయకుడు హరి రామ జోగయ్య కు టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు ఓ వి రమణ హితవు



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్**
:రాష్ట్ర మాజీ మంత్రి హరి రామ జోగయ్య కాపు జాతికి వరగపెట్టింది ఏమీ లేదని, బలిజల పరువు తీయవద్దని ఇంట్లో కూర్చుని లేకాస్రాలు వేయడం మానేసి సంకీర్ణ పార్టీ విజయానికి మంచి సలహాలు ఇవ్వాలని టిటిడి బోర్డు మాజీ సభ్యులు ఓవి రమణ రాష్ట్ర మాజీ మంత్రి హరీ రామజోగయ్యకు హితవు పలికారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక కాపు నాయకుడిగా జనసేన పార్టీలో కనీసం సభ్యులుగా కూడా నమోదు గానీ హరీరామ జోగయ్య మీడియాలో ముందుంటున్నారని ఆయన విమర్శించారు. గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు, పవన్ కళ్యాణ్ రెండు చోట్ల నిలబడి ఓడిపోయినప్పుడు కాపు నాయకుల్ని గెలిపించుకోలేని మీరు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి డిమాండ్ చేయాలని, జనసేన పార్టీకి కనీసం 60 నుంచి 70 సీట్లు కేటాయించాలని అని అనడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా చంద్రబాబు రెండు సంవత్సరాలు పవన్ కళ్యాణ్ మరో రెండు సంవత్సరాలు సీఎం గా ఉండాలని అని అడగాలని పవన్ కళ్యాణ్ ను ప్రేరేపించడం వెనుక అధికార పార్టీకి బలిజను శక్తి హీనలుగా చేయడమే హరి రామ జోగయ్య చేస్తున్న పని అని ఎద్దేవా చేశారు. ఇరు పార్టీలో ఆయా నియోజకవర్గాల్లో గెలుపొందే గెలుపు గుర్రాల అభ్యర్థుల్ని ఎంచుకుంటారు తప్ప ఓడిపోయే అభ్యర్థులను ఎవరు ఎంచుకోవాలని తెలియజేశారు.. పార్టీకి ఎటువంటి ఉపయోగం లేని మీరు ఉచిత సల హాలను పక్కన పెట్టాలని ఆయన సూచించారు. కాపు జాతికి మంచి చేయాల్సిన మీరు కీడు చేయాలనుకోవడం బాధా కరమన్నారు. గతంలో ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమం చేసినప్పుడు నీ కొడుకు పాలకొల్లులో కాపులపై దాడి చేసిన విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. రాష్ట్ర హోం మంత్రిగా పనిచేసిన మీరు కాపు నాయకుడిగా చెప్పుకోవడం బాధాకర మన్నారు. మీరు పంపుతున్న లెటర్ ల వల్ల బలిజల పరువు వీధిలో పడుతుందని తెలియజేశారు. బలిజ కాపు నాయకుడు అనీ చెప్పుకునే మీరు పవన్ కళ్యాణ్ రెండు చోట్ల ఓడిపో యినప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. మీ ప్రాంత ంలోనే బలిజల ఉద్యమాన్ని నీరుగార్చిన వ్యక్తి మీరని అలాంటి వ్యక్తి బలిజల గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. ఇక నైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని బలిజలను గురించి మాట్లాడే టప్పుడు ఆచితూచి మాట్లాడాలని లేకుంటే ఇంట్లో కూర్చొని రామా గోవిందా అంటూ కాలం గడుపుకోవాలని హితవు పలికారు.

# వ్యక్తి ఆత్మహత్య



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
తిరుపతి –చంద్రగిరి రైల్వే ట్రాక్ పడమర రైల్వే స్టేషన్ పోస్ట్ నెంబర్ 102 /24 –26 మధ్య మంగళవారం ఉదయం కేరళ ఎక్స్ప్రెస్ ఎదురుగా నిలబడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనతిరుపతి సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు తిరుపతి పద్మావతి నగర్ లో నివాసం ఉంటున్న బి. శ్రీను (27) ఓ ప్రైవేటు మొబైల్ షాప్ లో పని చేస్తున్నాడు. ఇతను మంగళవారం ఉదయం కేరళ ఎక్స్ప్రెస్ ఎదురుగా నిలబడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషం తెలుసుకున్న రైల్వే పోలీసు లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించా రు. మృతుడు శీను వద్ద లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా బంధువులకు సమాచారం ఇచ్చా రు. తన చావుకు ఎవరు కారణం కాదని, తనకు బ్లడ్ క్యాన్స ర్ వ్యాధి ఉన్నందువలన మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ లేఖలో ఉంది. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు .బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## హత్య కేసులో ముద్దాయికి శిక్ష

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** పాత కక్షలను మూసుకుని పెట్టుకొని జూన్ 26వ తేదీ 2022 రాత్రి తిరుపతి రూరల్ మండలం సురేంద్ర హాస్పిటల్ సమీపంలో తిరుపతి చంద్రగిరి రహదారి దగ్గర కడప జిల్లా జమ్మలమడుగు చౌడమ్మ టెంపుల్ దగ్గర కాపురం ఉంటున్న బెల్లం ఏసు 40 సంవత్సరాలు అనే వ్యక్తిని గుర్తించి అప్పట్లో ఆర్థిక గల కారణాలను గురించి విచారించిన చనిపోయిన వ్యక్తి తిరుపతి రూరల్ చెర్లోపల్లి పరిసర ప్రాంతాల్లో చిత్తు కాగితాలు ఏరుకొని జీవించే వారిని వారి మధ్య ఏర్పడిన ఏర్పడిన ఘర్షణ కారణంగా హత్య చేయడం జరిగిందని తెలియజేశారు. అప్పట్లో తలపై కొట్టి హత్య చేయడంపై అప్పటి సీఐ సురేందర్ రెడ్డి కోర్టు సాధించేట్లో దాఖలు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు పై విచారణ చేపట్టడంతో పాత కక్షలు కారణంగా బాధితు డు నిద్రిస్తున్న సమయంలో బండరాయితో తలపై కొట్టి చంపినట్లు నిరూపణ అవడంతో పదవ ఆదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి టి. రామచంద్రుడు నిందితుడు బెల్లం ఏ సు.కు కఠిన కా ర గార శిక్షతోపాటు వేయి రూపాయలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇవ్వడం జరిగింది. అహర్నిశలు కృషి చేసిన అధికారులను ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అభినందించారు.

# బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి

### వైసీపీ మహిళా నేత బియ్యపు వాణిరెడ్డి,



**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం కొనత నేరి పంచాయతీ కొనతనెరి, హరిజన వాడ, గుర్రాప నాయుడు కండ్రిగ, గాంధీ సెంటర్ గ్రామాలలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు.మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ రమణయ్య నాయుడు, రామానాయుడు, తిరుపాల్, శ్రీనివాసులు, మనీ, గంగయ్య, రామ్మూర్తి, ముకుంద, సుబ్రమణ్యం, ఏసు, ఆనంద్, వెంకటసుబ్బయ్య, లోకనాథం, మునిరత్నం, గెరట రెడ్డి,పార్టీ కన్వీనర్ శంకరయ్య, రవీందర్ రెడ్డి, కన్వీనర్ భక్తవత్సలం, చైర్మన్ మనీ నాయుడు, రమణయ్య నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు,కోన్నలి రమేష్,ఢిల్లీ బాబు, భాస్కర్, గేరటారెడ్డి, శ్రీరాములు రెడ్డి, సునంద ,సునీత, సుబ్రహ్మణ్యం నాయుడు, గురవారెడ్డి, గిరి రెడ్డి, మోహన్, రవేంద్ర నాయుడు, గుడ్లూరు వెంకటరమణ నాయుడు,షాబీర్,సురేష్ రెడ్డి,రఘునాథ రెడ్డి, రఘురామ్,ప్రకాష్ రెడ్డి,ప్రేమ్,గిరి, షరీఫ్, రమేష్ ,వినోద్,గు రుమూర్తి,వేమలయ్య,చెంచురామి రెడ్డి, గొట్టిపూడి మోహన్, కొగిలమణి, జగదేశ్వర్ రెడ్డి,సునీల్ రెడ్డి, సుబ్బారామయ్య,వినోద్, వెంగల్ రావు, రమణా రెడ్డి, దీపక్, మోహన్ ,నరసింహులు ,జగదీష్,గంధంఆనంద్, తీర్థరామన్,చోడవరం భాస్కర్ రెడ్డి, కొగిల మనోజ్, మనీ, నరసింహులు ,నెలవళ్ళ ప్రసాద్, గంధం శీను, రాజేంద్ర, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సుబ్బరాయుడు, వెంకీ, సుబ్బయ్య, అల్లయ్యా, రమణారెడ్డి, రంగయ్య, చంద్రబాబు, గోపి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, నరసింహా నాయుడు, వెంగళరావు, దీపక్ మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.

## హెూటల్లో ప్రైవేటు ఉద్యోగి మృతి

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ విజయవాడకు చెందిన ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగి తిరుపతి హెూటల్లో అనుమానస్పదగా మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు విజయవాడకు చెందిన దుర్గాప్రసాద్ (39) చోళ మండలం ఫైనాన్స్ కంపెనీకి లీగల్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఫైనాన్స్ కంపెనీ పనిమీద తిరుపతికి వచ్చిన అతను హెూటల్ కెన్సస్ 209 రూమ్ లో దిగాడు. మంగళవారం దుర్గాప్రసాద్కు ఫోన్ చేసిన తీయకపోవడంతో, వారు హెూటల్ వద్దకు చేరుకొని హెూటల్ సిబ్బందితో కలిసి మాస్టర్ తాళంతో గది తలుపులు తీశారు. గదిలో నిర్జీవిగా పడి ఉన్న దుర్గాప్రసాద్ను రుయా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఈస్ట్ పోలీసులు, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించారు, ఈ మేరకు విచారణ చేపట్టారు.